




www.aksharamtelugudaily.com

# సుఘ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 19 డిసెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 260 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## ఆటో కార్మికులపై బీఆర్ఎస్ మొసలి కన్నీరు



# అదానీకి ప్రధాని అండ

## ఇద్దరూ కలిసి దేశం పరువు తీశారు

కాంగ్రెస్ 75 ఏళ్లలో పెంచిన ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారు
అదానీ అవినీతిపై జేపీసీ ఎందుకు వేయడంలేదు?
బీఆర్ఎస్ ప్రజల వైపా? అదానీ, ప్రధాని వైపా?
ఆ పార్టీ వైఖరేంటో కేసీఆర్, కేటీఆర్, హరీశ్ చెప్పాలి
మోదీ జైల్లో పెడతారనే భయంతోనే మాట్లాడటం లేదు
జేపీసీపై బీఆర్ఎస్ డిమాండ్ చేస్తే అసెంబ్లీ తీర్మానం
నిరసన తెలిపే హక్కు సీఎంకూ ఉంటుంది: రేవంత్‌రెడ్డి
టీపీసీసీ ఆధ్వర్యంలో చలో రాజ్‌భవన్
సీఎం, మంత్రులు, నేతల ర్యాలీని అడ్డుకున్న పోలీసులు
లేక్‌వ్యూ గెస్ట్ హౌస్ ముందు రోడ్డుపై సీఎం బైఠాయింపు






**హైదరాబాద్ , డిసెంబరు 18 (అక్షరం న్యూస్):**

అదానీ, ప్రధాని కలిసి ప్రపంచం ముందు మన దేశం పరువు తీశారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. దేశంలో వ్యాపారం చేయాలంటే లంచం ఇవ్వాలనే పరిస్థితి తెచ్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్లు కష్టపడి పెంచిన దేశ ప్రతిష్ఠను ప్రధాని, అదానీ అనుబంధం దెబ్బతీస్తోందన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రజల వైపు ఉంటారా? అదానీ-ప్రధాని వైపు ఉంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. అదానీకి వ్యతిరేకంగా మాట్లాడితే మోదీ జైల్లో వేస్తారని కేసీఆర్ కుటుంబం భయపడుతోందన్నారు. అమెరికాలో అదానీపై నమోదైన కేసుల్లో, ఆర్థిక

# భూమికి భరోసా

-సామాన్యుల భూహక్కులను పరిరక్షిస్తాం
-ధరణితో అన్యాక్రాంతమైన భూముల గుట్టు రట్టు చేస్తాం
-సభలో 'భూభారతి' బిల్లు ప్రవేశపెట్టిన పొంగులేటి
-మ్యుటేషన్ సమస్యలు తీర్చేందుకు అప్పిలేట్ అథారిటీ
-మళ్లీ రెవెన్యూ సదస్సులు, భూసమస్యల పరిష్కారం
-భూవివాదాల అప్పీళ్లకు 'ల్యాండ్ ట్రిబ్యునల్స్' ఏర్పాటు
-సాదా బైనామాలకు పరిష్కారం, భూధార్ నంబర్లు
-బిల్లులోని ప్రత్యేకతలను వివరించిన మంత్రి పొంగులేటి
-ప్రభుత్వ భూములను ఆక్రమించినవారిని వదలబోమని..
-ఆ భూముల్ని స్వాధీనం చేసుకుని పేదలకిస్తామని వెల్లడి
-ప్రభుత్వ ఆస్తుల్ని తారుమారు చేసే అధికారులకు శిక్షలు
-అసైన్డ్ భూములకు పట్టాదారు పాస్‌పుస్తకాలు జారీ



# అంబేడ్కర్ చరిత్రను తుడిచిపెట్టే కుట్రలు!

కాంగ్రెస్ బండారాన్ని అమిత్‌షా బయటపెట్టారు .. దాంతోనే కొత్త నాటకాలు.. ప్రధాని మోదీ ఆగ్రహం
హోం మంత్రి వ్యాఖ్యలకు సమర్థన
అంబేడ్కర్‌కు వ్యతిరేకంగా ఎన్నటికీ మాట్లాడను: అమిత్‌షా

**న్యూఢిల్లీ, డిసెంబరు 18:**

ప్రతి దానికీ అంబేడ్కర్ పేరు ప్రస్తావించడం కాంగ్రెసకు ఫ్యాషన్‌గా మారిందని.. ఆయన పేరు కాకుండా దేవుడిని స్మరించుకుంటే ఏడు జన్మలు స్వర్గం లభిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలను ప్రధాని మోదీ గట్టిగా సమర్థించారు. అంబేడ్కర్ చరిత్రను తుడిచిపెట్టేందుకు ఆ పార్టీ పన్నని కుట్ర లేదని విమర్శించారు. బాబాసాహెబ్‌ను అవమానించిన ఆ పార్టీ చరిత్రను, వాస్తవాల చిట్టాను షా రాజ్యసభలో బయటపెట్టారని.. అది చూసి కాంగ్రెస్ నేతలు బిత్తరపోయారని అన్నారు. అందుకే అంబేడ్కర్‌ను ఆయన అవమానించారని, కేబినెట్ నుంచి



# ముంబై తీరంలో పెనువిషాదం..

## పడవ మునిగి 13 మంది మృతి





ముంబై: ముంబై తీరంలో పెనువిషాదం చోటుచేసుకుంది. ఫెర్రీ సముద్రంలో మునిగిపోయిన ప్రమాదంలో 13 మంది మృతి చెందగా, ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. మృతులలో ముగ్గురు నేవీ సిబ్బంది కూడా ఉన్నారు. 101 మందిని రక్షించినట్టు అధికారులు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 4 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది.
సంఘటన వివరాల ప్రకారం, 'గేట్‌వే ఆఫ్ ఇండియా' నుంచి సుమారు 100 మంది పర్యాటకులతో 'నీల్‌కమల్' అనే ఫెర్రీ బయలుదేరింది. ఇదే సమయంలో చక్కర్లు కొడుతూ వేగంగా వచ్చిన నేవీ స్పీడ్ బోటు ఊహించనవిధంగా ఫెర్రీని ఢీకొట్టింది. ఫెర్రీ ఒక్కసారిగా తలకిందులై నీటమునిగి పోవడంతో హాహాకారాలు చెలరేగాయి. 11 నేవీ పడవలతో సహా 3 తీర ప్రాంత దళం పడవలు, నాలుగు హెలికాప్టర్లు రంగంలోకి దిగాయి. పోర్ట్ అధికారులు, తీరప్రాంత సిబ్బంది, మత్స్యకారులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు.
ఎక్స్‌గ్రేషియా ప్రకటించిన ఫడ్నవిస్

# మేడిగడ్డ నిర్ణయం కేసీఆర్, హరీశ్‌రావులదే!

రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రాజెక్టుల రీ ఇంజనీరింగ్ ..
దాంట్లో భాగంగానే ప్రాణహిత -చేవెళ్ల మార్పు
సీఎం కన్నా మంత్రివర్గమే శక్తిమంతమైనది కానీ, సీఎం మాట కాదన్న మంత్రికి ఉద్వాసనే!
కాళేశ్వరం కమిషన్ ప్రశ్నలకు మాజీ సీఎస్ ఎస్కే జోషి జవాబులు
పునాదిలో ఇసుక జారి మేడిగడ్డ కుంగిందన్న మాజీ స్పెషల్ సీఎస్ రజత్‌కుమార్



# జమిలి బిల్లు.. మోదీ ప్రభుత్వం కీలక అడుగు..



ఢిల్లీ: జమిలి బిల్లు ను జేపీసీకి పంపేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ గురువారం లోక్ సభ లో జేపీసీ ప్రతిపాదనను ప్రవేశపెట్టనున్నారు. 21 మంది లోక్ సభ సభ్యులను జేపీసీ కోసం మోదీ ప్రభుత్వం ప్రతిపాదించనుంది.
జేపీసీలో లోక్ సభ నుంచి ప్రియాంక గాంధీ, పీపీ చౌదరి, సీఎం రమేశ్, బాన్సురి స్వరాజ్, పరుషోత్తం రూపాల, అనురాగ్ ఠాకూర్, విష్ణు దయాల్ రామ్, భర్తృహరి మెహతాబ్, సంబిత్ పాత్ర, అనిల్ బలూని, విష్ణు దత్త శర్మ, మనీశ్ తివారీ ఉండనున్నారు. అలాగే సుఖదేవ్ భగత్, ధర్మేంద్ర యాదవ్, కల్యాణ్ బెనర్జీ, టీఎం సెల్వ గణపతి, హరీశ్ బాలయోగి, సుప్రియ సూలే, శ్రీకాంత్ ఎక్‌నాథ్ షిండే, చందన్ చౌహాన్, బాలశౌరి ఉండనున్నారు. మరో 10 మంది రాజ్యసభ సభ్యులు పేర్లు ప్రతిపాదించాల్సి ఉంది. రాజ్యసభ సభ్యుల పేర్లు ప్రకటించిన తర్వాత కమిటీ ఛైర్మన్ పేరు,

# అదానీకి ప్రధాని అండ

అవకతవకలపై జేపీసీ వేసి విచారణ జరపాలని, మణిపూర్‌లో తీవ్రమైన శాంతిభద్రతల సమస్య ఉన్నప్పటికీ ప్రధాని మోదీ ఇప్పటివరకు సందర్శించక పోవడాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు బుధవారం టీపీసీసీ ఆధ్వర్యంలో 'ఛలో రాజ్‌భవన్' కార్యక్రమం చేపట్టారు.

నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ రోటరీ నుంచి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, ఏఐసీసీ ఇన్‌చార్జి దీపా దాస్‌మున్షీ, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నేతలు రాజ్‌భవన్‌కు ర్యాలీగా బయలుదేరారు. అయితే పోలీసులు రాజ్‌భవన్‌కు సమీపంలోనే బారికేడ్లు పెట్టి ర్యాలీని అడ్డుకున్నారు. దాంతో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు లేక్‌వ్యూ గెస్ట్ హౌస్ ముందే రోడ్డుపై బైఠాయించారు. ప్రధాని, అదానీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయని, చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎఫ్‌బీఐ నివేదించడంతో అక్కడి ప్రభుత్వం చర్యలకు పూనుకుందని తెలిపారు. దేశ పరువును మంటగలిపిన అదానీపై విచారణ జరగాలని, ఈ విచారణకు జేపీసీ నేతృత్వం వహించాలని డిమాండ్ చేశారు. కానీ, అదానీ అవినీతిపై చర్చకు, జేపీసీ వేసేందుకు ప్రధాని మోదీ సిద్ధంగా లేరని అన్నారు. అలా చేస్తే అదానీ జైలుకు వెళ్లాల్సివస్తుందని ఆయనను కాపాడేందుకే మోదీ యత్నిస్తున్నారని తెలిపారు. దీనిపై జేపీసీ వేయకపోతే రాష్ట్రపతి భవన్ వద్ద ధర్నా చేస్తామన్నారు.

ప్రజల వైపా? అదానీ, ప్రధాని వైపా?

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ప్రభుత్వమే ధర్నాలో కూర్చోవడమేంటని కొందరు అనుకోవచ్చని, కానీ.. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు అందరికీ ఉందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. చట్టసభలను స్తంభింపజేసినా, ఎన్ని నిరసనలు చేపట్టినా మోదీ దిగిరావడం లేదని, అందుకే రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనాల్సి వచ్చిందని తెలిపారు. "ముఖ్యమంత్రి నిరసన ఎలా చేస్తాడని బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. అయితే నేను చేయను.. మరి మీరు చేయాలి. అదానీ విషయంలో కేసీఆర్ విధానమేంటో చెప్పాలి. బీజేపీ పెద్దల కాళ్లు మొక్కి అరెస్టులను తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు. బీజేపీతో బీఆర్ఎస్ చీకటి ఒప్పందంలో భాగంగానే అదానీపై వారు స్పందించడం లేదు. అదానీపై, జేపీసీపై మీ వైఖరేంటో చెప్పి.. మీ ఎంపీలతో లేఖ రాయించాలి" అని సీఎం రేవంత్ అన్నారు. మోదీ, కేసీఆర్ వేర్వేరు కాదని, నాణేనికి బొమ్మ, బొరుసు లాంటి వారని విమర్శించారు. బీఆర్ఎస్ జేపీసీపై డిమాండ్ చేస్తే అసెంబ్లీ తీర్మానం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ట్విటర్‌లో కారుకూతలు కూయకుండా చర్చకు రావాలని సవాల్ చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ దేశ సంపదను, వనరులను బీజేపీ నాయకత్వానికి దగ్గరగా ఉండే కొద్దిమందికి దోచి పెట్టేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాగా, మోదీ గుజరాత్ సీఎంగా ఉన్నప్పటి నుంచే అదానీతో ఆయనకు సత్సంబంధాలు ఉన్నాయని రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపా దాస్‌మున్షీ అన్నారు. జాతి వివక్షతో మణిపూర్ రాష్ట్రం తగలబడుతున్నా మోదీ మౌనం దాలుస్తున్నారని మండిపడ్డారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేషకుమార్‌గౌడ్ మాట్లాడుతూ అదానీ కుంభకోణాలపై ఎన్డీఏ ప్రభుత్వం జేపీసీ వేయడానికి ఎందుకు జంకుతోందని ప్రశ్నించారు.

ఇందిరా రోటరీ నుంచి సీఎం ర్యాలీ..

చలో రాజ్‌భవన్ ర్యాలీలో పాల్గొనేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీ సమావేశాల నుంచి 12.45కు నేరుగా చేరుకున్నారు. నేతలు, కార్యకర్తలంతా ఇందిరాగాంధీ విగ్రహం వద్ద ప్లకార్డులతో భారీగా నిల్చోగా.. సీఎం రేవంత్‌తోపాటు మంత్రులు విగ్రహం వైపు వెళ్లకుండా ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ ముందుకు సాగగా.. వెనకాల సీఎం, మంత్రులు, నేతల వాహన శ్రేణి కదిలింది. అయితే రాజ్‌భవన్ వరకు ర్యాలీకి పోలీసులు అనుమతినివ్వకపోవడంతో నేతలంతా లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్ ఎదుట రోడ్డుపైనే బైఠాయించారు. మోదీ, అదానీలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రోడ్డుపై సీఎం బైఠాయింపు నేపథ్యంలో ఖైరతాబాద్ నుంచి రాజ్‌భవన్ వైపు రోడ్డును పూర్తిగా మూసేశారు. రాజ్‌భవన్‌కు ఇరువైపులా వంద మీటర్ల మేర బారికేడ్లను ఏర్పాటు చేసి కాంగ్రెస్ నేతలెవరూ రాకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# భూమికి భరోసా

**హైదరాబాద్ , డిసెంబరు 18 (అక్షరం న్యూస్):**
ప్రభుత్వ భూములను ఆక్రమించినవారు ఎంత పెద్దవారైనా వదిలేది లేదని.. ఆ భూములను స్వాధీనం చేసుకుని, పేదలకు పంచుతామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇద్దరు వ్యక్తులు రెవెన్యూ చట్టం–2020ను ప్రజలపై రుద్దారని, పూర్తి అవినీతితో నిండిపోయిన ఆ చట్టానికి మూడేళ్లకే నూరేళ్లు నిండిపోయేలా ప్రజలు మార్గ నిర్దేశం చేశారని వ్యాఖ్యానించారు. దాని స్థానంలో తాము అందరికీ ఆమోదయోగ్యమైన చట్టాన్ని తెస్తున్నామని పేర్కొంటూ.. 'తెలంగాణ భూభారతి (భూమిపై హక్కుల రికార్డు) బిల్లు–2024'ను బుధవారం ఆయన అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. ఆ చట్టంలోని కీలక అంశాలు వెల్లడించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టంలో అనేక పొరపాట్లు ఉన్నాయని, 'ధరణి'తో రైతులకు అన్యాయం జరిగిందని ధ్వజమెత్తారు.

%అందులోని పొరపాట్లు, లోపాలన్నింటినీ సరిదిద్ది, మేధావులతో చర్చించి కొత్త చట్టాన్ని రూపొందించామని, కాస్త ఆలస్యమైనా సమగ్రంగా తీసుకొచ్చామని పొంగులేటి వివరించారు. భూములున్న ప్రతి వ్యక్తికీ భద్రత కల్పించేలా, సామాన్యుల హక్కులను పరిరక్షించడమే ధ్యేయంగా ఈ చట్టాన్ని రూపొందించామని.. భూభారతి చట్టం వందేళ్లు వర్ధిల్లుతుందని పేర్కొన్నారు. 1971లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్వోఆర్ చట్టం 49 ఏళ్లపాటు ఉపయోగపడిందని, ముఖ్యంగా రాష్ట్ర విభజన తర్వాత ఏడేళ్ల పాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా కొనసాగిందని అన్నారు.. అర్ధరాత్రి వేళ నాలుగు గోడల మధ్య రూపొందించిన ధరణి చట్టం వల్ల సమస్యలు పరిష్కారం కాకపోగా లక్షలాది సమస్యలను తెచ్చిపెట్టిందని ఆరోపించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేందుకే ఆర్వోఆర్ చట్టం– 2020ను ప్రక్షాళన చేసి భూభారతి చట్టాన్ని రూపొందించామన్నారు. ఆగస్టు 2న ముసాయిదాను ప్రవేశపెట్టడమే కాకుండా, 40 రోజుల పాటు వెబ్‌సైట్‌లో పెట్టి ప్రజాప్రతినిధులు, కవులు, మేధావులు, అధికారుల సలహాలు సూచనలు స్వీకరించి కొత్త చట్టానికి రూపకల్పన చేశామన్నారు. ఎమ్మెల్యే హరీశ్‌రావు 7 పేజీల సలహాలు, సూచనలు ఇచ్చారని, వాటిని కూడా పరిగణలోకి తీసుకుంటామని చెప్పారు.

'భూభారతి'లోని ప్రధానాంశాలు

భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాల ను మంత్రి సభకు వివరించారు. ఆ విశేషాలు..

గ్రామీణ ప్రాంతాల్లోని ఆబాదీ/గ్రామకంతం స్థలాలు, భూములసమస్యలకు పరిష్కారం.

భవిష్యత్తులో భూవివాదాలకు తావు లేకుండా ఎంజాయ్‌మెంట్ సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం.

పాస్‌బుక్ ఒకరి పేరుపై.. భూమి మరొకరి ఆధీనంలో ఉండడం వంటి పొరపాట్లు లేకుండా భద్రత కల్పించేలా నిబంధనలు.

భూ క్రయవిక్రయాలకు సంబంధించి రిజిస్ట్రేషన్ పూర్తి కాగానే.. క్లియర్ టైటిల్ ఉంటే... మ్యుటేషన్ పూర్తవుతుంది. డాక్యుమెంట్‌లో ఏవైనా అనుమానాలు, పొరపాట్లు ఉంటే... 'అప్పిలేట్ అథారిటీ' పరిష్కరిస్తుంది.

వారసత్వంగా, వంశపారంపర్య భూముల విషయంలో... ఆ భూమిపై ఎంత మందికి హక్కు ఉందో... వారికి ఒక కట్ ఆఫ్ డేట్ పెట్టి, పంపిణీ చేస్తారు. వెంటనే వారి పేర్లపై మ్యుటేషన్ చేస్తారు. ఏవైనా సమస్యలుంటే... కలెక్టర్, ఆర్డీవో పరిష్కరిస్తారు.

సేల్ డీడ్, వారసత్వ రిజిస్ట్రేషన్లు కాకుండా.. కోర్టు ద్వారా వచ్చే ఓఆర్సీ, 38–ఈ తదితర 14 రకాల భూమి హక్కులపై మ్యుటేషన్ అధికారాలు ఆర్డీవోలకు.

2020 నవంబరు10 వరకూ ఆన్‌లైన్‌లో వచ్చిన 9.24 లక్షల సాదాబైనామాల దరఖాస్తులను పరిష్కరించాలని నిర్ణయించారు.

పౌరులకు ఆధార్ నంబర్‌లాగానే..భూములకు భూధార్ నంబర్ కేటాయిస్తారు. భూసమస్యల పరిష్కారానికి అదే ఆధారం.

2020 చట్టానికి ముందు జమాబందీ సదస్సులు నిర్వహించి, భూసమస్యలను పరిష్కరించేవారు. సరైన వివరాలను రికార్డుల్లోకి ఎక్కించేవారు. ప్రస్తుతం రాష్ట్రంలో 10,956 రెవెన్యూ గ్రామాలున్నాయి. వీటిలో గ్రామ రెవెన్యూసదస్సులు నిర్వహించాలని కొత్త చ ట్టంలో పొందుపర్చారు. త్వరలోనే ప్రతి రెవె న్యూగ్రామానికీఓ అధికారిని నియమిస్తారు.

భూ వివాదాల విజ్ఞప్తులు, అప్పీళ్ల కోసం ల్యాండ్ ట్రైబ్యునల్స్ ఏర్పాటు. అవసరాన్ని, బట్టి వీటి సంఖ్యపై త్వరలో నిర్ణయం.

ప్రభుత్వ ఆస్తులను, రికార్డులను ఉద్దేశపూర్వకంగా ఎవరైనా తారుమారు చేస్తే... సీసీఎల్ఏ ద్వారా రివిజన్ చేసుకునే అవకాశం.

ప్రభుత్వ ఆస్తులను ఉద్దేశపూర్వకంగా తారుమారు చేసే అధికారులపై చర్యలు తీసుకుని, శిక్షించే అధికారాన్ని ఈ చట్టంలో కల్పించారు.

2014కు ముందు పాస్‌బుక్‌లో ఉండే అనుభవదారుడి కాలమ్‌ను 2020 చట్టంలో తీసేశారు. అనుభవదారు కాలమ్‌ను కొత్త చట్టంలో పునరుద్ధరించారు. రెవెన్యూ రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా, కంప్యూటర్ రికార్డులతో పాటు నిర్ణీత కాల వ్యవధిలో మాన్యువల్ కాపీని కూడా రెవెన్యూ కార్యాలయాలలో భద్రపరుస్తారు.

ఇవీ ప్రత్యేకతలు..

ధరణిలో 33 మాద్యూళ్లు(ఆప్షన్లు) ఉండేవి. ఇప్పుడు దాన్ని ఆరు మాడ్యూళ్లకు కుదిస్తున్నామని... మాన్యువల్ పహాణీలో ఉండే 32 కాలమ్‌లను గత ప్రభుత్వం ఒకే కాలమ్‌కు కుదించిందని.. ఇప్పుడు దాన్ని 11 కాలమ్‌లు చేస్తున్నామని పొంగులేటి వివరించారు.. గత ప్రభుత్వం కొన్ని వివరాలను బహిర్గతం కాకుండా లాకర్లలో బంధించిందని.. భూభారతితో ఎవరైనా ఎక్కడి నుంచైనా ఆన్‌లైన్‌లో చూసుకునే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైతే ఎవరైనా భూభారతి ద్వారా తెలియజేయవచ్చని చెప్పారు. భూభారతి ద్వారా దరఖాస్తు చేసుకున్న భూయజమానుల మొబైల్ నెంబర్లకే అప్‌డేట్స్ వెళ్లే సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. "2014కు ముందు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల దగ్గర ఉన్న ప్రభుత్వ భూముల జాబితాలోని రెవెన్యూ, ఎండోమెంట్, వక్ఫ్, భూదాన్, ఫారెస్ట్ తదితర భూముల వివరాలను, ధరణిలోని డేటాతో పోల్చి చూసి అన్యాక్రాంతమైన భూముల వివరాలను బహిర్గతం చేస్తాం. అలాగే.. గత ప్రభుత్వం ధరణి పేర తెచ్చిన చట్టానికి మూడేళ్లు దాటినా నియమాల(రూల్స్)ను రూపొందించలేదు. మేం 3నెలల్లోనే రూల్స్ ఫ్రేమ్ చేసి.. గ్రామ స్థాయిలో రెవెన్యూ సదస్సులు పెట్టి అధికారులతో పాటు మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని, భూసమస్యలను పరిష్కరిస్తాం" అని పొంగులేటి వివరించారు.

కాగా.. కొత్త బిల్లుపై అధ్యయనానికి తమకు తగిన సమయం ఇవ్వలేదంటూ ప్రతిపక్షాలు అభ్యంతరం తెలిపాయి. ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ దీనిపై 'పాయింట్ ఆఫ్ ఆర్డర్' లేవనెత్తారు. సభ నియమాల ప్రకారం అధ్యయనానికి 12 గంటల సమయం ఇవ్వాలని, బిల్లును ప్రవేశపెట్టి, వెంటనే ఆమోదింపజేసుకునే పరిస్థితి మంచిది కాదని ఆయన అభ్యంతరం వెలిబుచ్చారు. కొత్త బిల్లులో సవరణలు సూచించడానికి, సలహాలు ఇవ్వడానికి వీలుగా... బిల్లు కాపీని రెండు రోజుల ముందే సభ్యులకు అందజేయాలని, అధ్యయనం చేసేందుకు సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. అయితే.. గతంలో బీఆర్ఎస్ సర్కారు బిజినెస్ రూల్స్‌లోని 97, 98, 99 నిబంధనలను సస్పెండ్ చేసి, సభ్యులకు ఎలాంటి సమయం ఇవ్వకుండా బిల్లులను ఆమోదింపజేసుకున్నదని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు గుర్తుచేశారు. బిల్లు పరిశీలనకు స్పీకర్ సమయం ఇస్తే తమకు అభ్యంతరం లేదని చెప్పారు. దాంతో స్పీకర్ ప్రసాద్‌కుమార్.. బుధవారం సాయంత్రం 5 గంటల వరకు సభ్యులకు సమయం ఇచ్చారు. ఏవైనా సూచనలుంటే ఆలోగా ఇవ్వాలన్నారు.

# మేడిగడ్డ నిర్ణయం కేసీఆర్, హరీశ్‌రావులదే!

హైదరాబాద్, డిసెంబరు 18 (అక్షరం న్యూస్):
మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కట్టాలని నిర్ణయం తీసుకున్నది మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావులేనని ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శైలేంద్రకుమార్ జోషి తెలిపారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం.. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల రీ ఇంజనీరింగ్‌కు గత ప్రభుత్వం నిర్ణయించిందని.. దాంట్లో భాగంగానే మేడిగడ్డపైనా నిర్ణయం తీసుకుందని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న కమిషన్ ఎదుట బు?ధవారం జోషి హాజరయ్యారు. ఆయనపై కమిషన్ పలు ప్రశ్నలు సంధించింది.
మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు కట్టడానికి కారణం?

రాష్ట్ర ఏర్పాటు అనంతరం ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టును రీ ఇంజనీరింగ్ చేశారు. అప్పటికి బ్యారేజీ తప్ప ఇతర కాంపోనెంట్ల పరంగా 7.7 ్న పనులు జరిగాయి. మహారాష్ట్ర అభ్యంతరాలు, వన్యప్రాణి సంరక్షణ కేంద్రంతో మేడిగడ్డ నిర్మాణంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేంద్ర జలవనరుల సంఘం కూడా తుమ్మిడిహెట్టి వద్ద నీటి లభ్యత లేదని, ఆఫ్‌లైన్, ఆన్‌లైన్ రిజర్వాయర్ల నీటి సామర్థ్యం పెరగాలని చెప్పింది.

బ్యారేజీలు అక్కడే కట్టాలనే నిర్ణయాలు ఎవరివి?

అప్పటి సీఎం కేసీఆర్ నేతృత్వంలో వ్యాప్కోస్ కమిటీ, సీఈ, సీడీవో, ఇంజనీర్లతో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సబ్‌కమిటీ వేయలేదు. 2016 మే 2న మేడిగడ్డ బ్యారేజీ వద్ద కేసీఆర్ భూమి పూజ చేసి, మూడు బ్యారేజీల నిర్మాణం ప్రారంభించారు. అదే రోజు ప్రాణహిత చేవెళ్ల పేరు మార్చారు.

బ్యారేజీల నిర్మాణంపై విధానపరమైన నిర్ణయం తీసుకున్నారా? ప్రభుత్వం అంటే ఏమిటి?

అప్పటి మంత్రివర్గం, సీఎం కేసీఆర్ విధానపరమైన నిర్ణయం తీసుకున్నారు. సింగిల్ జడ్జి కన్నా బెంచ్ బలమైనదన్నట్లుగా.. సీఎం కన్నా మంత్రివర్గమే బలమైనది. అయితే సీఎంను ఎవరైనా మంత్రి వ్యతిరేకించినా, అసమ్మతి తెలిపినా ఆ మరుసటి రోజే మంత్రివర్గం నుంచి ఉద్వాసన ఉంటుంది.
స్టేట్ లెవల్ స్టాండింగ్ కమిటీ (ఎస్ఎల్ఎసీ) లక్ష్యాలు, విధులు, బాధ్యతలు ఏమిటి? కాళేశ్వరం ప్రాజెక్టుకు పరిపాలన పరమైన అనుమతులన్నీ ఉన్నాయా?
వివిధ ఇంజనీరింగ్ శాఖలకు చెందిన ఐదుగురు చీఫ్ ఇంజనీర్లతో ఎస్ఎల్ఎసీ ఉంటుంది. ఒక ప్రాజెక్టుకు సంబంధించిన అంచనాల ప్రతిపాదన వచ్చినప్పుడు ఆ కమిటీ చర్చించి, లోపాలుంటే వాటిని సవరించాలని సూచిస్తుంది. అన్నీ సరిగా ఉంటే ఆ ప్రతిపాదనలకు పరిపాలనపరమైన అనుమతి ఇవ్వవచ్చని ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. కాళేశ్వరం ప్రాజెక్టు 28 ప్యాకేజీలు, 8 లింకులుగా ఉంది. గూగుల్ మ్యాప్ ఆధారంగా ప్రాజెక్టులో మార్పులు చేశాం. చీఫ్ ఇంజనీర్ ఎస్ఎల్ఎసీకి ప్రతిపాదనలు పంపిస్తే... ఆ తర్వాత ప్రభుత్వానికి చేరిన తర్వాత దాదాపు 200లకు పైగా పనులకు విడివిడిగా పరిపాలనపరమైన అనుమతులు ఇచ్చాం.

మేడిగడ్డ నిర్మాణ బాధ్యతలు తీసుకున్న సంస్థ కొన్ని బ్లాకులను వేరే సంస్థతో కట్టించిందా?

ఆ సమాచారం తెలియదు.

ఇసుక జారిపోయి మేడిగడ్డ కుంగింది

మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాకు పునాదుల కింద ఇసుక జారటం వల్లే బ్యారేజీ కుంగిందని నీటిపారుదల శాఖ మాజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ రజత్‌కుమార్ కాళేశ్వరం కమిషన్‌కు తెలియజేశారు. మేడిగడ్డ వైఫల్యానికి కారణాలేంటో చెప్పగలరా? అని కమిషన్ ప్రశ్నించగా.. కచ్చితమైన కారణాలు తెలియదని, రాష్ట్రంలో ఎన్నికల నియమావళి అమల్లో ఉండగా బ్యారేజీ కుంగిందని, దీంతో మరమ్మతులు కూడా చేయలేని పరిస్థితి ఉండటంతో బ్యారేజీ వద్దకు వెళ్లలేదన్నారు. బ్యారేజీలు నీటి నిల్వ కోసమా అన్న ప్రశ్నకు జవాబిస్తూ.. నీటి నిల్వ కోసం కాదని, నీటి మళ్లింపు కోసమే కట్టాలన్నారు. బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారన్న ప్రశ్నకు.. ప్రాజెక్టు అథారిటీ (సంబంధిత చీఫ్ ఇంజనీర్) ఆ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. నిర్మాణ ఒప్పందానికి విరుద్ధంగా.. వేర్వేరు తేదీలతో ప్రాజెక్టు నిర్మాణం పూర్తయినట్లు సర్టిఫికెట్లు ఇచ్చారా అని అడగగా.. తనకు తెలియదని పేర్కొన్నారు.

నేడు సోమేశ్‌కుమార్, స్మితా సబర్వాల్ విచారణ

కాళేశ్వరంపై విచారణలో భాగంగా గురువారం సీఎంవో మాజీ కార్యదర్శి, యువజన సర్వీసుల శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్‌తో పాటు మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ కమిషన్ ఎదుట హాజరు కానున్నారు.

## అంబేడ్కర్ చరిత్రను తుడిచిపెట్టే కుట్రలు!

బహిష్కరించాలంటూ కొత్త నాటకాలు మొదలుపెట్టారని మండిపడ్డారు. 'వారి దురదృష్టం ఏమిటంటే.. ప్రజలకు నిజం తెలుసు' అని ప్రధాని బుధవారం 'ఎక్స్'లో వరుస ట్వీట్లు చేశారు. అటు కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అశ్వినీ వైష్ణవ్, కిరెన్ రిజిజు కూడా షాకు అండగా నిలిచారు. తాను అంబేడ్కర్‌కు వ్యతిరేకంగా ఒక్కనాటికీ మాట్లాడనని షా తేల్చిచెప్పారు. 'అంబేడ్కర్‌ను అవమానించిన., ఎస్సీ, ఎస్టీలను నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్ చీకటి చరిత్రను అమిత్‌షా పార్లమెంటులో బట్టబయలు చేశారు. ఏళ్ల తరబడి అధికారం అనుభవించి.. ఎస్సీ, ఎస్టీల సాధికారతకు చేసింది శూన్యం' అని ప్రధాని విరుచుకుపడ్డారు. అంబేడ్కర్ పట్ల కాంగ్రెస్ చేసిన 'పాపాల' జాబితాను ఆయన విడుదల చేశారు. 'ఎన్నికల్లో ఒకసారి కాదు.. రెండు సార్లు ఆయన్ను ఓడించారు. ఎలాగైనా ఆయన్ను ఓడించాలని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని నెహ్రూయే స్వయంగా వ్యతిరేక ప్రచారం చేశారు. ఆయనకు భారతరత్నను తిరస్కరించారు. పార్లమెంటు సెంట్రల్ హాలులో ఆయన చిత్రపటాన్ని కూడా పెట్టలేదు. ఓ కుటుంబం సారథ్యంలోని ఒకానొక పార్టీ.. డాక్టర్ అంబేడ్కర్ చరిత్రను తుడిచిపెట్టేందుకు పన్నిన పన్నాగాలను ప్రజలు ఎప్పటికప్పుడు గమనిస్తూనే ఉన్నారు' అని తెలిపారు. అంబేడ్కర్ ఆశయాలను నెరవేర్చేందుకు తమ ప్రభుత్వం చేసిన పనులను ప్రధాని ప్రస్తావించారు. బాబాసాహెబ్‌తో సంబంధం ఉన్న ఐదు చారిత్రక స్థలాలను.. 'పంచతీర్థ' పేరిట అభివృద్ధి చేశామన్నారు. 'చైత్యభూమి వ్యవహారంలో దశాబ్దాల తరబడి స్థలం సమస్య పెండింగ్‌లో ఉంటే.. మేం దానిని పరిష్కరించాం. అక్కడకు నేనే వెళ్లి ప్రార్థన చేసి వచ్చాను. ఢిల్లీలో అంబేడ్కర్ చివరి సంవత్సరాల్లో గడపిన ఇంటిని అభివృద్ధి చేశాం. లండన్‌లో ఆయన నివసించిన ఇంటిని కూడా భారత ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఇవాళ మేమీ స్థాయిలో ఉన్నామంటే అంబేడ్కర్ వల్లనే' అని ప్రధాని స్పష్టం చేశారు.

నా వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించింది: షా

అంబేడ్కర్‌పై తాను చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరిస్తోందని అమిత్‌షా విరుచుకుపడ్డారు. బాబాసాహెబ్‌కు వ్యతిరేకంగా తాను ఎన్నటికీ మాట్లాడనని తేల్చిచెప్పారు. బుధవారం ఆయన ఢిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'కాంగ్రెస్ అంబేడ్కర్ వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక పార్టీ. రిజర్వేషన్ల వ్యతిరేక పార్టీ. రాజ్యాంగ విలువలను మసకబార్చిన చరిత్ర కాంగ్రెసది' అని దుయ్యబట్టారు. తన రాజీనామాకు ఖర్గే డిమాండ్ చేయడాన్ని ప్రస్తావించగా.. 'అది ఆయన్ను సంతృప్తిపరిచేటట్లయితే పదవి నుంచి వైదొలుగుతా. కానీ దానివల్ల ఆయన సమస్యలు తీరవు. మరో 15 ఏళ్లు ఆయన ప్రతిపక్షంలోనే ఉండాల్సి ఉంటుంది' అని షా తెలిపారు.

## జమిలి బిల్లు.. మోదీ ప్రభుత్వం కీలక అడుగు..

మొత్తం కమిటీని కేంద్రం ప్రకటించనుంది.
కాగా, జమిలి బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడంతో విపక్షాలు పెద్దఎత్తున ఆందోళనలు చేశాయి. ఆ బిల్లు రాష్ట్రాల హక్కులను హరిస్తుందని ఇండియా కూటమి ఎంపీలు మండిపడ్డారు. కానీ, ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం ఉండాలని ఎన్డీయే ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 129వ రాజ్యాంగ సవరణ ద్వారా దీన్ని తీసుకురావాలనే ఉద్దేశంతో బిల్లు తెచ్చింది. కానీ ప్రతిపక్ష ఎంపీలు పెద్దఎత్తున విమర్శలకు దిగారు. అలాగే జేపీసీ వేయాలని డిమాండ్ చేశారు. దీంతో జేపీసీకి తాము సిద్ధమేనంటూ లోక్ సభ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ మేరకు తాజాగా జేపీసీ సభ్యులను ప్రకటించారు.

## ముంబై తీరంలో పెనువిషాదం..

ముంబై తీరంలో జరిగిన ప్రమాదంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తక్షణ సహాయక చర్యలకు అధికారులను ఆదేశించారు. ఎలిఫెంటా కేవ్స్‌కు వెళ్తున్న నీల్‌కమల్ బోట్ ప్రమాదానికి గురైనట్టు సమాచారం అందిందని, తక్షణ సహాయక చర్యలకు నేవీ, కోస్ట్‌గార్డ్, పోర్ట్, పోలీసు టీమ్‌లను పంపామని సీఎం చెప్పారు. సహాయక చర్యలు కొనసాగుతున్నట్టు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు.

రాష్ట్రపతి సంతాపం

ఇండియన్ నేవీ క్రాఫ్ట్ బోటు, ప్రయాణికుల ఫెర్రీ బోటు ఢీకొన్న దుర్ఘటనపై భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపం తెలిపారు. సహాయక చర్యలు విజయవంతం కావాలని, సురక్షితంగా బయటపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్టు సామాజిక మాధ్యమం "ఎక్స్"లో పోస్ట్ చేశారు.

## ఆటో కార్మికులపై బీఆర్ఎస్ మొసలి కన్నీరు

**హైదరాబాద్ , డిసెంబరు 18 (అక్షరం న్యూస్):**
బీఆర్ఎస్ ఆటో కార్మికుల పై మొసలి కన్నీరు కారుస్తోందని తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చిత్తశుద్ధి ఉంటే, మీ ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాల్లో ఆటో కార్మికుల సంక్షేమం కోసం ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని నిలదీశారు.

మెట్రో వస్తే ఇతర వాటిపై ప్రభావం పడిందని, మహిళలకు ఉచిత ప్రయాణం అందిస్తే, ఆటో సర్వీసులకు ప్రభావం పడుతుందని చెప్పడం సరికాదన్నారు. బస్సులు ప్రజల ఇంటి దగ్గరికి వెళ్ళకుండా, బస్సు స్టాండ్ నుండి వెళ్ళడం మాత్రమే జరుగుతోందని, ప్రజలు ఇంటి దగ్గర నుండి బస్సు స్టాండ్ వరకు వెళ్ళేందుకు ఆటో సేవలను ఉపయోగించుకుంటున్నారని వివరణ ఇచ్చారు.

ఆర్థిక సంక్షోభం కారణంగా%ొ
%ఆటో కార్మికులకు 12 వేల రూపాయల ఆర్థిక సహాయం చేస్తామన్న హామీ ఈ ఏడాది ఆర్థిక సంక్షోభం కారణంగా ఇవ్వలేకపోయామని మంత్రి చెప్పారు. త్వరలో ఆ హామీ నెరవేరుస్తామని తెలిపారు. ఆటో కార్మికులు వేసుకునే డ్రెస్ లు వేసుకోవడం, బేడీలు వేసుకొని వేషాలు వేయడం అదొక రాజకీయ డ్రామా అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాజకీయాలకు సంబంధించి నిరసనలు చేయడం అవసరం లేదని, నిజంగా చిత్తశుద్ధితో ఉన్నా, ఎప్పుడైనా రవాణా శాఖ మంత్రికి ఆటో కార్మికుల సమస్యలపై రిప్రజెంటేషన్ చేసారా అని ప్రశ్నించారు.

## ఒకేరోజు 5 ప్రసవాలు

### న్యాల్కల్ ప్రాథమిక కేంద్రంలో అరుదైన ఘటన

**సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / డిసెంబర్ 18 / అక్షరం న్యూస్**

న్యాల్కల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓ అరుదైన ఘటన చోటు చేసుకుంది. సాధారణంగా ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పక్షం, పాతిక రోజుల్లో 5 /10 గురు గర్భిణీలు రావడం చాలా అరుదు. అలాంటిది ఏకంగా ఒకేరోజు వివిధ గ్రామాలకు చెందిన 5 గురు గర్భిణీలు ప్రసవాల కోసం న్యాల్ కల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రావడం అరుదైన ఘటన చోటు చేసుకుంది. సోమవారం రాత్రి వడ్డీ గ్రామానికి చెందిన మౌనిక, పూజ. హుస్సేన్ నగర్ గ్రామానికి చెందిన స్వరూప, కాకి జనవాడ గ్రామానికి చెందిన రేణుక, మంగళవారం తెల్లవారు జామున చాల్కి గ్రామానికి చెందిన తహసీమ్ లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆయా గ్రామాలకు చెందిన ఆశ కార్యకర్తలు గర్భిణీలను ప్రసవాల కోసం ఆసుపత్రికి తీసుకువచ్చారు. సోమవారం రాత్రి విధుల్లో ఉన్న స్టాఫ్ నర్స్ సఖిత, ఆయ కరణమ్మ, ఆయా గ్రామాలకు చెందిన ఆశా కార్యకర్తల సహకారంతో.. స్టాఫ్ నర్స్ ఏ మాత్రం ఆందోళన చెందకుండా ఒకరి తర్వాత ఒకరిని ఏకంగా ఐదుగురి గర్భిణీలకు సుఖప్రసవం చేశారు, ముగ్గురు ఆడ, ఇద్దరు మగ శిశువులు జన్మించారు. బాలింతలతో పాటు శిశువుల ఆరోగ్యం నిలకడగా ఉండడంతో స్టాఫ్ నర్స్ తో పాటు, ఆశ కార్యకర్తలు, గర్భిణీల కుటుంబీకులు ఊపిరి పీల్చుకున్నారు. ఐదుగురు గర్భిణీలు సుఖప్రసవం చెందడంతో ఆయా కుటుంబీకులు సంతోషం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక వైద్యాధికారి డాక్టర్ జైన్ అమృత్ రాజ్, ఆరోగ్య సిబ్బంది మంగళవారం ఉదయం బాలింతలు, శిశువుల ఆరోగ్య వివరాలను పరిశీలించి అవసరమైన చికిత్సలు చేశారు. ప్రస్తుతం బాలింతలు, శిశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉందని వైద్యాధికారి స్పష్టం చేశారు.

# విద్యార్థుల ఆంగ్ల పరిజ్ఞానం దశల వారీగా పెరిగేలా చర్యలు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఆంగ్లంలో మాట్లాడేందుకు విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి..**

**విద్యార్థులలో భయం, మొహమాటం తొలగించాలి..**

**వి కెన్ లెర్న్ అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..**






**ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్**

విద్యార్థులకు ఆంగ్ల పరిజ్ఞానం దశల వారీగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం నాడు తెలంగాణ ఎడ్యుకేషన్ లీడర్షిప్ కలెక్టివ్ ప్రతినిధులు ఖమ్మం జిల్లాలో వి కెన్ లెర్న్ కార్యక్రమం అమలవుతున్న మామిళ్ళగూడెం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొణిజర్ల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లిపాడు లను తనిఖీ చేసి విద్యార్థుల పురోగతి పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లో వి కెన్ లెర్న్ అమలుపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు.పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు, ఆంగ్లం మాట్లాడటం లో విద్యార్థుల పురోగతి, పాఠశాల టైం టేబుల్, తదితర అంశాలపై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి జిల్లాలోని 34 ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 6వ, 7వ తరగతి విద్యార్థుల కోసం అమలు చేస్తున్న స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సును విద్యార్థులు పూర్తి స్థాయిలో ఉపయోగించుకునేలా చూడాలని అన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ లో విద్యార్థుల పురోగతి పరీక్షిస్తూ ఉండాలని, విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడుకునేలా మనం వారిని ప్రోత్సహించాలని అన్నారు.విద్యార్థులు నమ్మకంతో ఆంగ్లంలో సునాయసంగా మాట్లాడేందుకు చాలా సమయం పడుతుందని, విద్యార్థుల స్థితి గతులను ప్రతి క్వార్టర్ కు పరీక్షిస్తూ విద్యార్థుల సామర్థ్యాలను పెంచేందుకు మనవంతు కృషి చేయాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు కాన్సెప్ట్ అర్థమయ్యేలా బోధన జరగాలని, క్లాస్ లో వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ వహిస్తూ వారు కూడా ఆంగ్ల భాష మాట్లాడేలా చూడాలని అన్నారు. విద్యార్థులు తప్పులు మాట్లాడినా వెంటనే కరెక్ట్ చేయాల్సిన అవసరం లేదని, ముందు భయం, మొహమాటం లేకుండా విద్యార్థులు మాట్లాడడం ముఖ్యమని, విద్యార్థులలో నమ్మకం కలిగితే భాష నేర్చుకోవడం ఎక్కువ సమయం పట్టదని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర శర్మ, అకడమిక్ మానిటరింగ్ అధికారి కే. రవి కుమార్, తెలంగాణ ఎడ్యుకేషన్ లీడర్ షిప్ కలెక్టివ్ ప్రతినిధులు పవిత్ర, అస్ర, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల సంక్షేమంపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు..

**సంక్షేమ గురుకుల హాస్టల్స్ ను ప్రక్షాళన చేయాలి..**

**ఎలుక కాటు ఘటనపై సమగ్ర విచారణ జరిపించండి...సీపీఐ నేత భాగం**

**బాధితురాలను పరామర్శించిన సిపిఐ,ఏఐఎస్ఎఫ్ నాయకులు...**

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : సంక్షేమ గురుకులాలను హాస్టల్స్ ను ప్రక్షాళన చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు ప్రభుత్వం డిమాండ్ చేశారు. బుధవారం మమత జనరల్ హాస్పిటల్ లో రఘునాధపాలెం గురుకులంలో ఎలుక కాటు గురై చికిత్స పొందుతున్న లక్ష్మీ భవాని కీర్తిన సిపిఐ ఏఐఎస్ఎఫ్ బృందం పరామర్శించింది. అనంతరం విద్యార్థినితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భాగం హేమంత్ రావు మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న లక్ష్మీ భవాని కీర్తికి 11 సార్లు ఎలుక కరిచింది ఎలుక కరిచిన ప్రతిసారి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లడం వారు యాంటీ ర్యాబీస్ ఇవ్వడం జరిగిందని,వరుసగా వ్యాక్సిన్ ఇవ్వడంతో అది తీవ్ర అనారోగ్యానికి దారితీసిందన్నారు. తండ్రి లేని లక్ష్మీ భవాని కీర్తిని నవంబర్లో ఎలుక కాటుకు గురవడంతో తల్లి ఇంటికి తీసుకెళ్ళింది. కొద్దిరోజుల తర్వాత లక్ష్మీ భవాని కీర్తి కాలు చచ్చు పడిపోయి నడవలేని స్థితికి చేరుకోవడంతో మమత జనరల్ ఆసుపత్రికి తీసుకువచ్చారని, గతంలో వ్యాక్సిన్లు ఇవ్వటంతో అవి వికటించి ప్రాణాపాయస్థితికి చేరుకుందన్నారు. ప్రభుత్వం గురుకులాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా గురుకులాలు సంక్షోభంలో కురుకుపోయాయని ఆయన విమర్శించారు. ముగ్గురు మంత్రులు ఉన్న ఈ జిల్లాలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడం దారుణం అన్నారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం విద్యార్థిని ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. తక్షణమే విద్యార్థినికి తగిన వైద్య సదుపాయాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాపక్షం జిల్లా బ్యూరో ఏనుగు వెంకటేశ్వరరావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ జిల్లా సహాయ కార్యదర్శులు శివ వంశీ తదితరులు పాల్గొన్నారు..




## వైరా గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో రక్త శాతం నిర్ధారణ పరీక్షలు..




**ఖమ్మం/ వైరా డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**

వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో న్యూ లిటిల్ ఫ్లవర్ కాలేజ్ నందు విద్యార్థులకు రక్త పరీక్షలు చేసి వారి యొక్క బ్లడ్ పర్సంటేజ్ ని తెలిపారు. బ్లడ్ పర్సంటేజ్ తక్కువ ఉన్నవారికి ఐరన్ ట్యాబ్లెట్లు మరియు ఐరన్ సిరప్ ఓ ఆర్ ఎస్ ను అందించారు.ఈ కార్యక్రమంలో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ స్కూల్ కరస్పాండెంట్ పోతినేని భూమేష్ మాట్లాడుతూ గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో రక్త పరీక్ష నమోదు క్యాంపు నిర్వహించటం మంచికార్యక్రమము అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాంబాబు, డిజెఎస్ లగడపాటి ప్రభాకరరావు, జెసి ఉండ్రు వరలక్ష్మీ, గంగవరపు కిషన్, వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## వలస ఆదివాసీలకు దోమతెరలు పంపిణీ

**-ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

**-ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు**

**భద్రాద్రి కొత్తగూడెం,పినపాక,డిసెంబర్18(అక్షరం న్యూస్):**

సమాజంలోని పేదలకు సేవచేయాలనే తపన అందరిలో రావాలని ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు అన్నారు.బుధవారం'ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్'సభ్యులు, కరకగూడెం గ్రామీణ వైద్యులు షేక్ సోందుపాషా ఆధ్వర్యంలో పినపాక మండలంలోని అమరారం గ్రామ పంచాయతీ పరిధిలోని పిట్టతోగు వలస ఆదివాసీ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వరరావు , ఎస్సై రాజ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొని సుమారు 30 కుటుంబాలకు దోమ తెరలు అందజేశారు.ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ..సమాజ సేవలో ఎనలేని సంతృప్తి దాగివుంటుందని ప్రతీ ఒక్కరూ ప్రస్తుత రోజుల్లో అభాగ్యులకు ఏదో రూపంలో అండగా నిలబడలన్నారు.అంతేకాకుండా ఏజెన్సీలో ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయంమని ప్రసంసించారు.అనంతరం ఫౌండేషన్ సభ్యులు సోందుపాషా మాట్లాడుతూ..ప్రజల అవసరాలను గుర్తించి రానున్న రోజుల్లో పేదలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు షేక్ వసీం అక్రం, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



## గవర్నమెంట్ ప్లిడర్ పోస్టుల (జి.పి) నియామకాల్లో ముస్లిం మైనార్టీ లకు అవకాశం ఇవ్వాలి

**-ఏ.యస్.జే. ఛైర్మన్ యం.ఏ.రజాక్...**

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/డిసెంబర్ 18/అక్షరం న్యూస్ :**


అంతర్జాతీయ మైనార్టీ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అహలే సున్నత్వల్ జామాత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కూలిలైన్ లోని జిల్లా కార్యాలయం లో ఏ.యస్.జే. జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ కరీం అధ్యక్షతన సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఏ.యస్.జే. ఛైర్మన్ యం.ఏ.రజాక్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మైనార్టీ హక్కులకు భంగం కలగకుండా చూసే భాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు లో ప్రభుత్వ న్యాయవాదుల, అదనపు ప్రభుత్వ న్యాయవాదుల (జి.పి.లు, అదనపు జిపిలు) నియామకాల్లో ముస్లిం మైనార్టీ న్యాయవాదులకు సముచితం స్థానం కల్పించాలని, కనీసం ఒక్క పోస్టు అయిన ముస్లిం మైనార్టీ లకు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, తెలంగాణ రాష్ట్రం లో కుడా ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఇంత వరకు జి.పి లుగా ముస్లిం మైనార్టీలను నియమించలేదని గుర్తు చేశారు. కనీసం ఈసారి అయిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు లో జిపి, అదనపు జిపి నియామకాల్లో ఒక్క పోస్టు అయిన ముస్లిం మైనార్టీలకు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో అహలే సున్నత్వల్ జామాత్ వైస్ ఛైర్మన్ మహమ్మద్ గౌస్, మోహినుద్దీన్, ప్రధాన కార్యదర్శిషేక్ యాకుబ్ ఖాద్రి, ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ శామీయుద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ హుస్సేన్ ఖాన్,మహమ్మద్ షఫీ ఖాద్రి మహమ్మద్ అక్తర్ పాషా,షేక్ నయీమ్, మహమ్మద్ యాకుబ్ మహ్మద్ ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

## బైక్ ను ఢీ కొట్టిన లారీ...

**బైక్ పై ప్రయాణిస్తున్న గురుకుల విద్యార్థిని మృతి...**

**ఖమ్మం/వైరా డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**

వైరా మండల కేంద్రం రింగ్ రోడ్ సెంటర్లో బైక్ ను ఢీ కొట్టిన లారీ బైక్ పై ప్రయాణిస్తున్న గురుకుల విద్యార్థిని మృతి.. ఖమ్మం జిల్లా రఘునాధపాలెం మండలం కోయచేలక గ్రామానికి చెందిన చెరుకూరి హర్ష శ్రీ అనే గురుకుల విద్యార్థిని తన తండ్రి చెరుకూరి వీరబాబు అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమానికి హాజరై మరల స్కూలుకు వెళ్లేందుకు తన స్వగ్రామం నుండి మేన మామ శ్రీకాంత్ తో కలిసి బైక్ పై వైరా లోని గురుకుల స్కూలుకు వస్తుండగా వైరా రింగ్ రోడ్డు సెంటర్లో లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో విద్యార్థిని హర్ష శ్రీ లారీ వెనక టైర్ల కింద పడి మృతి చెందింది. హర్ష శ్రీ వైరాలోని టీఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి విద్యను అభ్యసిస్తుంది తండ్రి అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమానికి హాజరై స్కూలుకు వస్తుండగా ప్రమాదం జరిగిందని మృతురాలి మేనమామ శ్రీకాంత్ తెలిపారు. ప్రమాద సంఘటనపై స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్సై వంశీ కృష్ణ భాగ్యరాజ్ సంఘర్నా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేశారు.కుమార్తె మృతి వార్త తెలుసుకున్న కుటుంబీకులు ప్రమాద సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహం వద్ద భోరున విలపించారు.



## దివ్యాంగులకు చేయూత..

**ఎలక్ట్రికల్ త్రీ వీలర్ వాహనాలకు బ్యాటరీలు అందుచేత**

**ఆనందం వ్యక్తం చేసిన దివ్యాంగులు**

**సమాచారం గ్రూప్ సభ్యులకు ప్రశంసలు వెల్లువ**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 18/ అక్షరం న్యూస్ :**

పట్టణంలోని దివ్యాంగురాలు అయినా తెల్లప్రగడ శేష కుమారి, నల్లభోతుల రాణి లకు ప్రభుత్వం గత రెండు సంవత్సరాల క్రితం త్రీ వీలర్ ఎలక్ట్రికల్ వెహికల్స్ పంపిణీ చేయగా అవి పంపిణీ చేసిన రెండు నెలలకే బ్యాటరీస్ కాలిపోవడం జరిగింది. ఆర్థిక స్తోమత లేనందువలన కొత్త బ్యాటరీలు కొనలేక వాహనాలు మూలనబడ్డాయి. దీంతో వాహనాలు లేక బయటకు వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని సమాచారం వాట్సాప్ గ్రూపులో తెలపగానే... స్పందించిన సభ్యులు 15000/- రూపాయలు ఫోన్ పే ద్వారా ద్రాతృత్వం చాటుకున్నారు. ఆ నగదుతో 4 కొత్త బ్యాటరీస్ కొనడం జరిగింది. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద కొత్త బ్యాటరీలను చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ కార్యదర్శి కంభంపాటి సురేష్, ప్రముఖ వ్యాపారవేత్త యశోద నగేష్ చేతుల మీదుగా తెల్లప్రగడ శేష కుమారి, నల్లభోతుల రాణి లకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి చేగొండి శ్రీనివాసరావు, యశోద పరివర్తన వ్యవస్థాపకులు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ వాల్మీకి, కోకిరాల రవి, మీసాల గోపి, సమాచారం గ్రూప్ అడ్మిన్ రాజా కిరణ్ (కిరణ్ ఫ్లెక్స్) తదితరుల పాల్గొన్నారు.

## మైనారిటీలు కుట్టు మిషన్లకు దరఖాస్తు చేసుకోండి

**ఆన్ లైన్ గడువు ఈ నెల 31 వరకు**

**మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ డిసెంబర్ 18 /అక్షరం న్యూస్ :**

మైనారిటీ మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో 'ఇందిరమ్మ మహిళా శక్తి' పథకములో భాగంగా రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్లను పొందడానికిగాను జిల్లా లోని మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా తెలిపారు. బుధవారం భద్రాచలంలో స్థానిక ముస్లిం నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో యాకూబ్ పాషా మాట్లాడుతూ.... ఈ యొక్క పథకానికి ధరఖాస్తు చేసుకోవాలంటే 18 నుండి 55 సంవత్సరాల వయస్సు కలిగి, ఆధార్ కార్డ్, ఓటర్ ఐడి కార్డుతో పాటు కనీస విద్యార్హత 5వ తరగతి కలిగి ఉండాలన్నారు. తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు ఉండాలని, ఇవి రెండూ లేని వారు గ్రామీణ ప్రాంతాలలోని వారైతే రూ.1.50లక్షల లోపు, పట్టణ ప్రాంతాలలో రూ.2 లక్షల లోపు ఆదాయ ధృవీకరణ పత్రం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి పొంది ఉండాలన్నారు.

అదేవిధంగా గుర్తింపు పొందిన శిక్షణా సంస్థలు, లేదా తెలంగాణ మైనారిటి ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా టైలరింగ్ కోర్సులో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యతనివ్వబడుతుందని పేర్కొన్నారు. అర్హత కలిగిన మహిళలు తమ పాస్ పోర్టు ఫోటోతో డిసెంబర్ 31లోపు %స్త్రశీఏఏఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% అనే వెబ్సైట్లో తమ వివరాలను ఏదైనా నెట్ సెంటర్ లేదా ఎండ్రైడ్ మొబైల్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ ప్రక్రియ అనంతరం హార్డ్ కాపీలను డౌన్లోడ్ చేసుకొని సంబంధిత ధృవీకరణ పత్రాలను జతపరచి నవభారత్ ఏరియా లోని జిల్లా కలెక్టరేట్ నందు గల మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో అందించాలన్నారు. ఈ అవకాశాన్ని మైనార్టీ వర్గాలకు చెందిన ముస్లిం, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేద మైనార్టీ మహిళలకు, విడాకులు పొందిన వారికి, వితంతువులు, ఒంటరి మహిళలు, అనాథలకు తొలి ప్రాధాన్యత కల్పించబడుతుందన్నారు. ఈ సమావేశంలో స్థానిక మైనారిటీ నాయకులు మస్థాన్ వలీ, రబ్బానీ, ఇబ్రహీం, ఖాజా మస్తాన్, ఇలియాస్, సరాదీన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఇతర వివరాలకై 8520860785, 9866151150 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ...**




**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/డిసెంబర్ 18/అక్షరం న్యూస్ :**

హేమచంద్రపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సెమీ క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏఆర్ అధికారులు, సిబ్బంది సమక్షంలో ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రైస్తవ సోదరులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన, సాంస్కృతిక పండుగ అని అన్నారు. ప్రతి ఏటా క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా అంగరంగ వైభవంగా జరుపుకుంటారని తెలిపారు. ఈ సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. అన్ని మతాల ప్రజలు మతసామరస్యాన్ని పాటిస్తూ పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. అనంతరం సెమీ క్రిస్మస్ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్ఐలు నరసింహారావు, కృష్ణారావు, లాల్ బాబు, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# వ్యాపార విస్తరణ, లాభార్జనపై మహిళలకు అవగాహన కల్పించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**మహిళలు తయారు చేసే సామాగ్రికి బ్రాండింగ్ కల్పించేందుకు ప్రణాళికలు..**
**సంక్రాంతి కంటే ముందు మహిళలకు వ్యాపార నైపుణ్యంపై 2 రోజులు వర్క్ షాప్ నిర్వహించాలి..**
**మహిళా మార్ట్, మహిళ శక్తి అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..**



**ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**

వ్యాపార విస్తరణ, లాభార్జనపై మహిళలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా మార్ట్, ఇందిరా మహిళ శక్తి అమలుపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి మహిళా సంఘాలతో సమన్వయం చేసుకుంటూ స్వశక్తి మహిళా సంఘాలు తయారు చేసే సామాగ్రిలను అమ్మేందుకు లిమహిళా మార్ట్లి ఏర్పాటుకు ప్రణాళికలు తయారు చేయాలని, స్వశక్తి మహిళా సంఘాలు తయారు చేసే ప్రొడక్ట్ ప్యాకింగ్, వాటికి బ్రాండింగ్ కల్పించడంపై దృష్టి సారించాలని అన్నారు. మహిళా మార్ట్ లో విక్రయించే సామాగ్రి నాణ్యతతో ఉండాలని కలెక్టర్ తెలిపారు. వివిధ స్వశక్తి సంఘాల మహిళలు తయారు చేసే వస్తువులు విక్రయించే విధంగా మహిళా మార్ట్ తయారు చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లా బ్రాండింగ్ వచ్చేలా లోగో, స్టిక్కరింగ్ డిజైన్ తయారు చేయాలని, మహిళా మార్ట్ ప్రత్యేకంగా తెలిసే విధంగా భవనానికి పెయింటింగ్స్ వేయించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద మండలాల్లో వ్యాపారాలు నిర్వహించే మహిళా సంఘాలకు వ్యాపార విస్తరణ, లాభార్జనపై అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. సంక్రాంతి కంటే ముందు మన జిల్లా కలెక్టరేట్ లో నూతనంగా యూనిట్లు ఏర్పాటు చేసిన 300 మహిళలకు అకౌంటింగ్ , వ్యాపార నైపుణ్యాలపై రెండు రోజుల పాటు అవగాహన కల్పించాలని అన్నారు. మహిళా శక్తి యూనిట్ లో గ్రౌండింగ్ తో పాటు అవి విజయవంతంగా నడిచేందుకు అవసరమైన సహాయ, సహకారాలు అందించాల్సిన బాధ్యత మనపై ఉంటుందని, దీని కోసం మహిళలకు వ్యాపార దృక్పథం, అధికంగా లాభాలు ఎక్కడి నుంచి రాబట్టాలనే ఆలోచనా సరళి వచ్చే విధంగా వర్క్ షాప్ వంటివి ఏర్పాటు చేయాలని అన్నారు. వ్యాపారాలు చేసే సమయంలో ఎటువంటి అనుమతులు తీసుకోవాలి, పన్నులు ఎలా చెల్లించాలి మొదలు అంశాలు కూడా మహిళలకు వివరించాలని అన్నారు. తక్కువ రిస్క్ తో వ్యాపారాలు ఎలా చేయాలి వంటి అంశాలు మహిళలకు తెలియజేయాలని అన్నారు. మండలాల్లో బాగా నడవని యూనిట్లను గుర్తించి వాటిని బాగు చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకోవాలి, ఇలాంటి అంశాలపై ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. గ్రామ స్వభావం ఏంటి, ఎటువంటి సామాగ్రి కొంటారు వంటివి ఆలోచించి వ్యాపారం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.డి. ఓ. సన్యాసయ్య, ఇంచార్జ్ ఎస్సీ కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, అడిషనల్ డి.ఆర్.డి.ఓ. నూరుద్దీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్‌కు చర్యలు..

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ఇందిరా మహిళా డెయిరీ గవర్నింగ్ బాడీ ఏర్పాటుకు రూల్స్ సిద్ధం చేయాలి..**
**విద్యార్థులకు అందించే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలి..**
**ఇందిర మహిళా డెయిరీపై, హాస్టల్ లలో చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్..**




**ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**

పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ఇందిర మహిళా డెయిరీ, హాస్టళ్లలో చేయాల్సిన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూలి ఇందిరా మహిళా డెయిరీ స్థాపన, పాడి పశువుల యూనిట్లకు 250 లబ్ధిదారుల ఎంపిక, వివిధ అంశాల్లో అధికారులు బాగా పని చేశారని కలెక్టర్ అభినందించారు. పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కు అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మండల కేంద్రాలలో బి.ఎం.యూ.ల ఏర్పాటుకు సంబంధించిన ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామని, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే టెండర్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు వచ్చే సమయం కంటే ముందే స్థలంలో కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటులో భాగంగా పాడి పశువుల యూనిట్ల గ్రౌండింగ్ కోసం ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలు సంబంధిత కార్పొరేషన్ కు అందజేసి సబ్సిడీ, బ్యాంకు లింకేజ్ ప్రక్రియ త్వరగా పూర్తయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే ఇందిరా మహిళా డెయిరీ కు ఒక గవర్నింగ్ బాడీ ఏర్పాటుకు రూల్స్ తయారు చేయాలని అన్నారు. జిల్లాలోని ఇతర కో-ఆపరేటివ్ సంస్థలతో కంపేర్ చేసుకుని ఎలా ఉండాలో ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో చలికాలం నేపథ్యంలో పిల్లలకు ఎటువంటి ఇబ్బందులూ రాకుండా చూడాలని, దోమ తెరలు, చలికాలంలో విద్యార్థులకు అవసరమైన దుప్పట్లు, బ్లాంకెట్స్ అందుబాటులో ఉంచాలని, స్నానానికి వేడి నీళ్లు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన, సురక్షిత త్రాగు నీరు సరఫరా కోసం ఆర్వో ప్లాంట్, ఫిల్టర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు అందించాలని, డ్రైనేజీ మరమ్మత్తు ఏదైనా ఉంటే వెంటనే చేపట్టాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహారం అంశంలో చిన్న పొరపాటు జరిగినా తీవ్రంగా పరిగణించడం జరుగుతుందని, ఆహార భద్రత, స్టోరేజి వంటి అంశాలలో చిన్న తప్పు కూడా జరుగవద్దని కలెక్టర్ అధికారులకు తెలిపారు. సమీక్ష లో లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ,లి ఇందిరా మహిళా డెయిరీ కి సంబంధించి 500 పాడి పశువులను 250 యూనిట్లు గా గ్రౌండ్ చేసేందుకు లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేశామని, వివిధ కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులకు లక్షా 40 వేల రూపాయల సబ్సిడీ , 60 వేల బ్యాంకు లింకేజీ రుణం మంజూరు చర్యలు తీసుకున్నామని అన్నారు. మండల కేంద్రాల్లో బి.ఎం.యూ. ఏర్పాటు కోసం టెండర్ల ప్రక్రియ జరుగుతుందని అన్నారు. జిల్లాలో రెసిడెన్షియల్ పాఠశాలలో ఏ వసతులు లేవో పరిశీలించి, అక్కడ ఉన్న నిధులతో కనీస సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, డి.ఎస్.సి.డి.ఓ. కస్తాల సత్యనారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, ఇంచార్జ్ ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, అడిషనల్ డిఆర్డీవో నూరుద్దీన్, టి.ఎస్.ఎన్.పి.డి.సి.ఎల్, పశు సంవర్ధక శాఖ, మిషన్ భగీరథ డి.ఈ., సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందేలా ప్రభుత్వ సిబ్బంది విధులు నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ చేరేలా అధికారులు పని చేయాలి..**
**సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని పలు కార్యాలయాలు, సెక్షన్ లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**

ప్రజలకు మెరుగైన సేవలు అందే విధంగాప్రభుత్వ సిబ్బంది విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని వివిధ కార్యాలయాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు . కలెక్టరేట్ లో భోజనశాల, ముఖ్య ప్రణాళిక అధికారి, రెవెన్యూ విభాగాలు, హౌసింగ్ సెక్షన్, లేడీస్ లాంజ్, స్ట్రాంగ్ రూం లను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ సమస్యలపై కలెక్టరేట్ కు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యలను ఓపిగ్గా వింటూ త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టరేట్ లో ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన భోజనశాల గదిని పూర్తి స్థాయిలో వినియోగించాలని కలెక్టర్ అన్నారు. విధులకు సిబ్బంది సకాలంలో హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని తెలిపారు. హౌసింగ్ సెక్షన్ ను తనిఖీ చేసిన కలెక్టర్, నిరుపేదలైన లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని అన్నారు. మనం అధికారులుగా ఉన్న సమయంలో పేదలకు సహాయం చేయాలనే దృక్పథంతో పని చేయాలని అన్నారు. ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ పథకాల ద్వారా అర్హులైన లబ్ధిదారులందరికీ పూర్తి స్థాయిలో లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రాజెక్ట్ పనుల భూసేకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**శాఖలు సమన్వయం తో సమస్యలు పరిషరించాలి..**
**వివిధ ప్రాజెక్టుల భూసేకరణ పై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం /తల్లాడ డిశంబర్ 18 (అక్షరంన్యూస్)**

జిల్లాలో చేపడుతున్న వివిధ ప్రాజెక్ట్ ల భూసేకరణ పనులను త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో అధికారులతో వివిధ ప్రాజెక్టు భూసేకరణ పురోగతిపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. నేషనల్ హైవే 365 బిజీ ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ కు ప్యాకేజి-1,2,3 లకు సంబంధించి 1358.1650 ఎకరాల భూ సేకరణకు గాను 1292.1825 ఎకరాలకు అవార్డ్ పూర్తి చేసినట్లు, నేషనల్ హైవే ద్వారా రూ. 362.17 కోట్లు పరిహారాన్ని డిపాజిట్ చేసినట్లు ఆయన అన్నారు. రూ. 355.85 కోట్ల నష్ట పరిహారం రైతుల ఖాతాలకు పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ధాంసలాపురం వద్ద ఎంట్రీ, ఎక్జిట్ కి కావాల్సిన భూ సేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుల వారిగా చేయాల్సిన భూసేకరణ, పూర్తి చేసినది, ఇంకనూ చేయాల్సినది, కోర్టు కేసులో వున్నది తదితర అంశాలపై కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు. సీతారామ ఎత్తిపోతల పథకం ఏన్కూరు లింక్ కాల్వ మిగులు భూసేకరణ పూర్తిపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా చేపడుతున్న పనుల భూసేకరణ కు రెవెన్యూ, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పమిచేయాలన్నారు. భూసేకరణ చేసిన ప్రాజెక్టులకు సంబంధించి పనులు అంతరాయం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నేషనల్ హైవే పిడి రామాంజనేయ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఆర్డీవోలు నర్సింహారావు, రాజేందర్, ఇర్రిగేషన్, నేషనల్ హైవే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 20 నుంచి ఉచిత యోగా, ధ్యానోత్సవం...

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**

యునైటెడ్ నేషన్స్ డిసెంబర్ 21న ప్రపంచ ధ్యాన దినోత్సవంగా ప్రకటించినందున శ్రీరామ చంద్ర మిషన్ హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఖమ్మం ఆధ్వర్యంలో ఈనెల 20 నుంచి 22 వరకు రఘునాథపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఉచిత యోగా, ధ్యాన శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు శ్రీనివాసరావు, బి. వీరబాబు లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 21 నుంచి 22 వరకు సాయంత్రం 5-30 గంటల నుండి 7 గంటల వరకు నిర్వహించే యోగా, ధ్యాన శిక్షణా కార్యక్రమంలో 15 సంవత్సరాలు దాటిన వారందరూ పాల్గొనవచ్చని, మరిన్ని వివరాల కోసం 9989606020 / 9666022617 / 8897785484 లలో సంప్రదించాలని నిర్వాహకులు ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## మైనారిటీ మహిళలు ఉచిత కుట్టు మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె. సత్యనారాయణ**

**ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**

తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఇందిరమ్మ మహిళా శక్తి పథకం క్రింద మైనారిటీ మహిళలకు అందించనున్న ఉచిత కుట్టు మిషన్ ల కొరకు అర్హులైన ముస్లిం, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీ లకు చెందిన మైనారిటీ మహిళలు %స్త్రశీఎఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ% వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి కె. సత్యనారాయణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుపేద, నిరాశ్రయులు, వితంతువు, విడాకులు అయిన మహిళలు, అనాధ, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందనీ, తెల్ల రేషన్ కార్డు / ఆహార భద్రత కార్డ్ కలిగి ఉన్నవారు, తెల్ల రేషన్ కార్డు / ఆహారభద్రత కార్డ్ రెండూ లేకపోతే గ్రామీణ ప్రాంతం వారికి లక్షన్నర, పట్టణ ప్రాంతం వారికీ 2 లక్షలకు మించకుండ ఆదాయ దృవపత్రం ఉండాలని, ఆధార్ కార్డు (నివాస ధృవీకరణ), వయస్సు 18 నుండి 55 సంవత్సరాలు (వయసు ధృవీకరణ కొరకు ఓటర్ ఐడి కార్డ్/ ఆధార్ కార్డ్), తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ ద్వార నేర్చుకున్న టైలరింగ్ సర్టిఫికేట్, టైలరింగ్ సర్టిఫికేట్ సమర్పించుట (ఐచ్చికం/ ఆప్షనల్), కనీసం 5వ తరగతి విద్య అర్హత కలిగి ఉండాలన్నారు. అభ్యర్థి సెల్ఫ్ డిక్లరేషన్ (గడిచిన 5 సంవత్సరాల కాలంలో తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఎటువంటి ఆర్థిక, వస్తు లబ్ది పొందలేదని) ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తుతో పాటు పేర్కొనబడిన ధృవ పత్రాలను జతచేసి వి. వెంకటాయపాలెంలోని కొత్త కలెక్టర్ భవన సముదాయం లో గల రెండవ అంతస్తు %వా%-29 లోని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయము, ఖమ్మం నందు ఇవ్వాలని, ఇతర వివరాలకు 9704003002 ను సంప్రదించాలని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## క్లినికల్ అప్రెంటిస్షిప్ శిక్షణ కొరకు డిసెంబర్ 23లోగా దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవిబాబు**

**ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**

ఇంటర్మీడియట్ ఎం.పీ.హెచ్.డబ్ల్యూ. (ఫిమేల్ ) ఒకేషనల్ కోర్సులలో ఉత్తీర్ణులైన విద్యార్థినిలకు ఒక సంవత్సరం క్లినికల్ షిప్ శిక్షణ సత్తుపల్లి, మధిర, తిరుమలాయపాలెం ఏరియా ఆసుపత్రులలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు వెయ్యి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవి బాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థినిలు తమ బయోడేటా ఫారంతో పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి సమీకృత జిల్లా కలెక్టర్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో ఈనెల 23 లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో తెలిపారు.

## నిర్దేశిత గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి.

**అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి**






**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**

నిర్దేశిత గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని మిల్లర్లు, రెవిన్యూ, సంబంధిత అధికారులతో సిఎంఆర్ రైస్ (వానాకాలం, యాసంగి 2023-24) డెలివరీపై సమీక్షించారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ,లి ఖమ్మం జిల్లాలో 2023-24 వానాకాలం పంట కింద 80 వేల 903 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రైస్ డెలివరీకు గాను 69 వేల 592 మెట్రిక్ టన్నుల రైస్, యాసంగి పంటకు సంబంధించి 14 వేల 757 మెట్రిక్ టన్నుల ధాన్యం డెలివరీకు గాను 7 వేల 743 మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ చేయడం జరిగిందని, వానాకాలం, యాసంగి కలిపి జిల్లాలోని రైస్ మిల్లర్లు మరో 18 వేల 324 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రైస్ డెలీవరి చేయాల్సి ఉందని, వీటిని ప్రభుత్వ నిర్ధేశిత గడువులోగా అందించాలని అన్నారు. నాణ్యత లేని ధాన్యం ఉంటే రైస్ మిల్లులు తీసుకోవద్దని, అంతే తప్ప ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో నాణ్యమైన రైస్ పండుతుందని అన్నారు. ధాన్యం తూర్పార పట్టాల్సిన అవసరం ఉంటే తప్పనిసరిగా చేస్తామని, తూర్పార పట్టకుండా రైస్ మిల్లులకు ధాన్యం తరలిస్తున్న కొనుగోలు కేంద్రాల వివరాలు అందించాలని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణా సంబంధించి ఏ వాహనాలు ఏ సెంటర్ కు, రైస్ మిల్లులకు అలాట్ చేస్తున్నామో పక్కా సమాచారం ఉండాలని, రైస్ మిల్లర్, కొనుగోలు కేంద్రాల ఇంచార్జి, రవాణా కాంట్రాక్టర్ సమన్వయంతో పని చేస్తూ రవాణా ఇబ్బంది కాకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, మిల్లర్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్.ఐలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 20న జాబ్ మేళా నిర్వహణ

**జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి**

**ఖమ్మం/ తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**

జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకుప్రైవేట్ రంగం అయిన హెటరో నెక్సిటీ, ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ లో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 20న శుక్రవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ., టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్. మాధవి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ లోని హెటరో నెక్సిటీ లో ప్రొడక్షన్ / సపోర్ట్ (20 ఖాళీలు), ఇంజినీరింగ్ / మెయింటనెన్స్ (50 ఖాళీలు), ప్రొడక్షన్ (110 ఖాళీలు) ఉద్యోగాలకు గాను, అలాగే ముత్తూట్ మైక్రోఫిన్ లిమిటెడ్ ఖమ్మంలో రిలేషన్ షిప్ ఆఫీసర్ (30 ఖాళీలు), బ్రాంచ్ క్రెడిట్ మేనేజర్ (5 ఖాళీలు), బ్రాంచ్ రిలేషన్ షిప్ ఆఫీసర్ (5 ఖాళీలు) ఉద్యోగాలు భర్తీ చేయుటకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపిక కాబడిన వారికి 10 వేల నుండి 35 వేల వరకు వేతనం ఉంటుందని, 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల ఇంటర్, ఐ.టి.ఐ. ఫిట్టర్, ఎలక్ట్రికల్, మెకానికల్, కెమికల్ డిప్లొమా, ఎం.బి. ఏ., ఏదేని డిగ్రీ అర్హత గల జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని, మరిన్ని వివరాలకు 8121040350, 9966077622 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

# మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

## – సి.ఐ.టి.యు. జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు




**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 18, అక్షరం న్యూస్.**

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సి.ఐ.టి.యు ఆధ్వర్యంలో బుధవారం రోజు విధులు బహిష్కరించి, సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందు నిరసన దీక్ష చేశారు. ఈ సందర్భంగా సి.ఐ.టి.యు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో తాము అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని, కనీస వేతనం 26,000 ఇస్తామని, కాంగ్రెస్ తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొందని, అధికారంలోకి వచ్చి 12 నెలలు పూర్తవుతున్నా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని, వాపోయారు.సుల్తానాబాద్ మున్సి పాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు 3 సంవత్సరాల సబ్బులు, బట్టలు, చెప్పులు, నూనె తదితర వస్తువులు రావాల్సి ఉందని, వాటిని వెంటనే చెల్లించాలని, కోరారు.పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ. సంస్థలకు కట్టవలసిన డబ్బులు కట్టకపోవడంతో కార్మికులు వారి కుటుంబాలకు వైద్య సౌకర్యం అందడం లేదని, పిఎఫ్ డబ్బులు లోన్ తీసుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని ఆయా సంస్థలకు చెల్లించవలసిన డబ్బులు మున్సిపల్ అధికారులు వెంటనే చెల్లించాలని , పెరిగిన వేతనాల ఎరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోస%శీ% డిసెంబర్ 21న చలో హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పాక మహేష్ సి.ఐ.టి.యు జిల్లా సహాయ కార్యదర్శి తాండ్ర అంజయ్య . రాజమల్లు. పెద్దపల్లి మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ఆరెపల్లి చంద్రయ్య, యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సావనపల్లి వెంకటస్వామి, సుల్తానాబాద్ మున్సిపాలిటీ యూనియన్ నాయకులు మల్లేష్, సురేష్, లక్ష్మణ్, రామ్మూర్తి, లక్ష్మి, శ్రీనివాస్, మధు, నరసింగం తదితరులు పాల్గొన్నారు.

# అరులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలి

### శాంతియుతంగా రైతు కన్నీటి రిలే దీక్షకు కెవిపిఎస్ మద్దత్తు

### – కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రాంమూర్తి.

**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 18.**


అర్యులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని కుల వివక్షత పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెర రామ్మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలోని కురవి మండలంలోని తట్టుపల్లి గ్రామానికి చెందిన దళిత రైతు బేతమళ్ళ సహాదేవ్ రుణమాఫీ కానీ రైతులందరికి చేయాలని కోరుతూ కురవి మండల కేంద్రంలోని వీరభద్రస్వామీ సెంటర్ లో "రైతు కన్నీటి రిలే నిరాహార దీక్ష బుధవారం నాటికి 4వ రోజుకు చేరింది. దీక్షకు కెవిపిఎస్, ఎన్పిఆర్డి ఆధ్వర్యంలో సంపూర్ణ మద్దతూ ప్రకటించారు. ఈ సందర్బంగా రాంమూర్తి, వికలాంగుల జాతీయ హక్కుల వేదిక మాజీ రాష్ట్ర నాయకులు ఎస్ డి. ఖాజాలు మాట్లాడుతూ.., అన్ని అర్హతలు ఉన్న రైతు సహాదేవ్ రూ.83వేలు రైతురుణమాఫీ లాంటి ఎందరో రైతులు రుణమాఫీ జరగక ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం రూ. 2 లక్షల లోపు రైతులందరికి రుణమాఫీ చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో 33 శాతం రైతులకు రుణమాఫీ జరుగలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వానికి దళిత రైతు దీక్షతో కనివిప్పు జరిగి రాష్ట్రంలో రుణమాఫీ కానీ రైతులందరికి రుణమాఫీ చేయాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన




కార్యక్రమాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ దీక్షకు మద్దతు తెలిపిన వారిలో కెవిపిఎస్ జిల్లా నాయకులు చెపూరి గణేష్, అర్వూరి శ్రీను, పాల్వాయి యాదగిరి, షేక్ యాకూబ్, రైతులు బేతమళ్ళ సహాదేవ్, సిహెచ్ ప్రేమ్ కుమార్, చంద్రశేఖర్, కె సైదులు తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో

## అభిషేక మహెూత్సవం



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 18, అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీ శ్రీ శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం ఉదయం స్వామివారి మూల విరాట్టుకు ఆలయ అభ్రుద్ధి కమిటీ ఆధ్వర్యంలో కన్నుల పండుగ గా స్వామి వారికి అభిషేక మహెూత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు సద్దనపు రవీందర్ ఆచార్యుల సారథ్యంలో అయ్యప్ప స్వామి నామస్మరణ, అష్టోత్తర శతనామావళి, సంకీర్తనలతో శరణు ఘోష చేస్తూ స్వామివారికి పంచామృత సహిత ఫలాభిషేకం, అలంకారం, పుష్పార్చన, ధూప దీప నైవేద్యం, మహా హారతి, మంత్రపుష్పం గావించి అనంతరం భక్తులకు ఆశీర్వాదం, తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు, అయ్యప్ప మాలాధారులు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మాజీ జెడ్పీ ఛైర్మన్ పుట్ట మధు మాటలు అర్థరహితం



**రామగిరి(పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 18 అక్షరం న్యూస్:**

కమాన్పుర్ మాజీ జెడ్పిటిసి, జెడ్పి చైర్మన్ పుట్ట మధు మాటలు అర్థరహితమని రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట చంద్రయ్య, బర్ల శ్రీనివాస్ అన్నారు. సెంటినరీ కాలనీ లోని శ్రీపాద భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. పలిమెల మండలం లో ఎండి. కమ్రుద్దీన్ పేరుతో పట్టా భూములను కొనుగోలు చేసిన విషయం లో ఆరోపణలు అర్థరహితం అని అన్నారు. ముత్తారం మాజీ పిఏసిఎస్ చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి పేరు మీద 25 ఎకరాలు ఉన్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. అలాగే ముత్తారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతిపెద్ది కిషన్ రెడ్డి సొంత అన్న కూతురు అయిన పున్నం అనిత భర్త మధుకర్ రెడ్డి ల పేరు పై ఉన్న భూమి రిజిస్ట్రేషన్ చేశారు కదా ..ఇది వాస్తవం కాదా అని అన్నారు. మీ యొక్క బందువు అయిన బేగంపేట ఎక్స్ రోడ్డు లో ఉన్న ఏం.రవీందర్ పేరు మీద 10 ఎకరాలు ఉన్న మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి, మాజీ ఎంపిటిసి ముత్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దాసరి శివ కుమార్, వీరవేణ శ్రీనివాస్, అసంఘటిత కార్మిక నాయకుడు ఉడుత శంకర్, సిద్ధం రామనారాయణ,పెరమల్ల ప్రసాద్, తాటి సతీష్, మల్లూరి మల్లారెడ్డి, తులసీరామ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి టాలెంట్ పోటీలకు విద్యార్థులు ఎంపిక -అభినందించిన డిఈఓ మాధవి




**పెద్దపల్లి రూరల్ డిసెంబర్ 18 అక్షరం న్యూస్**

రాష్ట్రస్థాయి బయలాజికల్ సైన్స్ టాలెంట్ టెస్ట్ కు ఎంపికైన విద్యార్థులను డీఈవో మాధవి బుధవారం అభినందించారు. పెద్దపల్లి మండలం అప్పన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన విధ్యార్థులకు జిల్లా విద్యా శాఖ అధికారి అభినందించి ప్రశంస పత్రాలు, మెమోంటోలు అందజేశారు. తెలంగాణ జీవశాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం పెద్దపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించగా జిల్లాలోని 14 మండలాల నుండి 52 మంది విద్యార్థులు టాలెంట్ టెస్ట్ లో పాల్గొన్నారు. జీవశాస్త్ర ఫోరం పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గూళ్ళ అంజన్ కుమార్, ప్రధాన కార్యదర్శి మూల. నరేష్, పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్ పురుషోత్తం పర్యవేక్షణలో నిర్వహించారు. కార్యక్రమంలో ఫోరం జిల్లా ఉపాధ్యక్షులు దొంతుల కుమార్, ప్రధాన బాధ్యులు జొన్నల రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నర్మెట శ్రీనివాస్ గౌడ్



**కొడకండ్ల,డిసెంబర్18(అక్షరం న్యూస్)**

:గౌడ జన హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నర్మెట శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ లు నియామక పత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న శ్రీనివాస్ గౌడ్ కు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తనమీద నమ్మ కంతో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ మరియు రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు.తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని జిల్లా పరిధిలోని 12 మండలాలకు పూర్తిస్థాయి కమిటీలు వేసి గౌడ జన హక్కుల పోరాట సమితిని బలోపేతం చేస్తానని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర,జిల్లా,వివిధ మండలాల నాయకులతో పాటు కొడకండ్ల మండల అధ్యక్షుడు సోమయ్య,మండల యువజన అధ్యక్షుడు కోల నరేష్ గౌడ్ పాల్గొన్నారు.

# రెండు ఎంపీటీసీ లను ఏర్పాటు చేయాలి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 18.**

పాత పద్ధతిల రెండు ఎంపీటీసీలను ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్ జక్క లక్ష్మయ్య, సీనియర్ రాజకీయ నాయకులు కత్తుల మన్సూర్ కోరారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ అధికారి రఘునాథ్ రెడ్డికి వారు వినతి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని ఉమ్మడి కంబాలపల్లి గ్రామంలో గతంలో రెండు ఎంపీటీసీ స్థానాలు ఉండేవని తెలిపారు. ప్రస్తుతం కంబాలపల్లి ఒక్కటే ఎంపిటిసిగా కొనసాగుతుందని ఆ విధానాన్ని రద్దుచేసి, గతంలో ఏ విధంగా రెండు ఎంపీటీసీలు ఉండేవో అదేవిధంగా ఏర్పాటు చేయాలని వారు కోరారు. మండలంలో అత్యధిక జనాభా గల కంబాలపల్లి గ్రామ పంచాయతీని ఒక ఎంపీటీసీగా , అదేవిధంగా సద్రేంలగూడేం గ్రామపంచాయతీ, మోట్ల తిమ్మాపురం గ్రామపంచాయతీ రెండిటిని కలిపి ఒక ఎంపీటీసీగా ఏర్పాటు చేయాలని వారు కోరారు. దీనిపై జిల్లా కలెక్టర్ కు, మండల ప్రజా పరిషత్ అధికారికి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు మా అవినీతిపై స్పందించి రాబోయే స్థానిక ఎన్నికల్లో రెండు ఎంపీటీసీలను ఏర్పాటు చేయాలని వారు కోరారు.

# న్యాయమైన సమస్యను పరిష్కరించాలి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 18.**

తమ న్యాయమైన సమస్యను తక్షణమే పరిష్కరించి తమ జీవితాల్లో వెలుగులు నింపాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు మహంకాళి వీరన్న ప్రభుత్వాన్ని కోరారు. జిల్లా కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్నటువంటి సమ్మెలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో భిక్షాటన చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చినటువంటి మాటను నిలబెట్టుకొని రాష్ట్రంలో ఉన్న 19,000 మంది సమగ్ర శిక్ష ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నింపాలని డిమాండ్ చేశారు. మా సమస్యల పరిష్కారం తొందర్లోనే చేయకపోతే భవిష్యత్తులో జరిగే కార్యక్రమాలకు పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోవాలని హెచ్చరించారు. ఈ దీక్షకు వివిధ ఉపాధ్యాయ సంఘాలు మద్దతుగా వచ్చారు. గార్ల మండలం ఉపాధ్యాయ సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఉద్యోగులకు భోజనాలు అందజేశారు.ఈ ఈ సమ్మెలో సమగ్ర శిక్ష లోని వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోరాటాలతోనే దేనినైనా సాధించగలం...

### – సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గొల్లపల్లి నాగయ్య



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ డిసెంబర్ 18.**

పోరాటాలతోనే దేనినైనా సాధించగలమని సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గొల్లపల్లి నాగయ్య సూచించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పెరుమాండ్ల భవన్లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి అధ్యక్షతన జరిగిన పార్టీ పట్టణ వార్డు భాద్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారమే ఏజండా గా వార్డు బాద్యులు ఉద్యమాలు రూపొందించాలని పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పురపాలక సంఘ పరిధిలోని 36వార్డులో కమిటీలు వేసి సమస్యల అధ్యాయనికి ఇంటింటికి సిపిఎం కార్యక్రమం ప్రజలనుండి అనేక సమస్యలు వస్తున్నాయని అన్నారు.పోడుభూములకు పట్టాలు స్మశాన వాటికలు పింఛన్ రేషన్ కార్డులు సైడ్ డ్రైన్ సీసీ రోడ్లు పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు అలాగే రాష్ట్ర ప్రకటించిన ప్రకటించిన 6గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని లేని ఎడల ప్రభుత్వ భూములలో జండాలు పతి పట్టణంలోని ఇండ్లు లేని వాళ్లకు ఇంటి స్థలాలు ఇస్తామని అలాగే స్థానిక సమస్యల పరిష్కారానికై ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సోదర శ్రీనివాస్, పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు సూర్నపు సోమయ్య జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ వన్ టౌన్ ఏరియా కార్యదర్శి రావుల రాజు టూ టౌన్ ఏరియా కార్యదర్శి అల్లి శ్రీనివాస్ రెడ్డి పట్టణ కమిటీ సభ్యులు చింపిరి యాకయ్య బానోతు వెంకన్న హేమ నాయక్ కుమ్మరి కుంట్ల నాగన్న చాగంటి భాగ్యమ్మ నక్క సైదులు పాల్గున్నారు.

# పేకాట రాయుళ్ళ అరెస్ట్



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 18, అక్షరం న్యూస్.**

రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్.ఐ. రాజేష్, టాస్క్ ఫోర్సు సిబ్బంది కలిసి సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గర్రెపల్లి గ్రామ శివారు ప్రాంతంలో, కొంత మంది జూదరులు రహస్యంగా నిర్వహిస్తున్న పేకాట స్థావరం పై మంగళవారం ఆకస్మిక దాడి నిర్వహించి పేకాట ఆడుతున్న ఏడుగురు పేకాట రాయుళ్ళని పట్టుకున్నారు.వారి వద్ద నుండి దాదాపుగా పది వెల రూపాయల నగదు, ఏడు సెల్ ఫోన్లు ని స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. నిందితుల వివరాలు.బిజిగిరి మల్లేష్, గర్రెపల్లి. బొట్ల రమేష్ , దూలికట్ట. జెట్టి సంపత్ , గర్రెపల్లి. గీకురు సంపత్ , గర్రెపల్లి. మద్దెల సుదాకర్ , నరసయ్య పల్లి . బొల్లం లక్ష్మణ్ , గర్రెపల్లి. గాజుల కిరణ్‌కుమార్. గర్రెపల్లి.

# మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనం నెలకు 26 వేల రూపాయలు ఇవ్వాలి

## ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయాలి. జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్.






**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరసన దీక్షలు చేయాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో కార్మికులు ఉదయం 5 గంటల నుంచి కార్యాలయం ముందు నిరసన దీక్ష చేపట్టారు.. దీనికి ముందు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి, బి.ఆర్.ఎస్. అనుబంధ మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు మురళీధర్ రావు దీక్ష ను ప్రారంభించారు. కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కాంట్రాక్ట్ పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు పెంచుతామని, సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్నా ఆ హామీల ఊసే లేదని అన్నారు. 2వ పి.ఆర్.సి. ప్రకారం నెలకు 26 వేల రూపాయలు వేతనం ఇవ్వాలి.కానీ అది అమలు చేయడం లేదన్నారు. అది అమలు చేసేవరకు కనీసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములోని పారిశుధ్య కార్మికులకు ఇస్తున్నట్లు నెలకు 21 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా 11వ పి.ఆర్.సి.ప్రకారం కేటగిరీల ఆధారంగా నెలకు 19వేల రూపాయల నుండి30, 040 రూపాయల వరకు వేతనం నిర్ణయించారని అన్నారు. అదికూడా అమలుకు నోచుకోవడం లేదని అన్నారు.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ అది కూడా కార్మికులకు అందని ద్రాక్షగా మిగిలిందని అన్నారు. కార్మికులకు సంవత్సరానికి 15 సెలవులు ఇవ్వాల్సి ఉండగా అవి కూడా ఇవ్వడం లేదని అన్నారు.దీంతోపాటు కార్మికులకు రక్షణ పరికరాలు కానీ, చీపుర్లు,బెల్లం తదితరవి ఏ ఒక్కటి కూడా అమలు కావడం లేదని అన్నారు.ఇన్ని రకాల సమస్యలు ఉన్నప్పటికీ కార్మికులు తమ జీవితాలను పణంగా పెట్టీ ప్రజలకు సేవ చేస్తున్నారనీ అన్నారు.ఇలాంటి వారికి వేతనాలు పెంచి వారి కుటుంబాలను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు,అధికారులు తమకేమీ పట్టనట్లుగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసం కాదన్నారు. రామగుండం నియోజక వర్గ ఎమ్మెల్యే గౌరవ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అసెంబ్లీలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల సమస్యలపై మాట్లాడడం జరిగిందని అందుకు తనకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది. అదే చొరవతో వారి సమస్యలు పరిష్కారం అయ్యేవరకు కార్మికులకు వెన్నంటి ఉండాలని కోరారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని అన్నారు.అనంతరం రామగుండం ఇన్చార్జి కమీషనర్ అరుణ శ్రీ కి వినతి పత్రం అందజేశారు. దీనికి వారు సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో వి.నాగమణి,కిషన్ నాయక్, రాదా కృష్ణ, ఈ.రాజమల్లు,శేకర్, సంతోష్,శోబన్,సారయ్య,స్వరూప, సునీత,శారద, రాణి,అంజయ్య,రూప,పద్మ, ˇ,రాజేందర్,మల్లమ్మ,రవి, చెంద్రయ్య,రాజయ్య, పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో మెగా హెల్త్ క్యాంప్..,

## ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు

**మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పోలీసులు నిరంతరం కృషి: పోలీస్ కమీషనర్ శ్రీ ఎం. శ్రీనివాస్**

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి డిసెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**





రామగుండము పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జిల్లాలోని మారుమూల మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో నీల్వాయి పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం దస్నాపూర్ క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఆశ్రమ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రామగుండం కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ముఖ్య అతిథిగా హజరై ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వేమన్ పల్లి మండలం కల్లంపల్లి, రాజారాం, సంపుటం, దస్నాపూర్, గొర్లపల్లి, కొత్తకాలనీ, జిల్లెడ, జక్కేపల్లి, బుయ్యారం, రాచర్ల, ముల్కల్పేట్, ముక్కిడిగూడెం, సీతారా, చామనపల్లి, బద్దంపల్లి, బమ్మెనా, ఒడ్డుగూడెం, నాగారం, కేతన్పల్లి, కల్మల్పేట గ్రామాల నుండి సుమారు 800 మంది ఈ వైద్య శిబిరానికి హాజరయ్యారు. అన్ని విభాగాలలో నిపుణులైన వైద్యుల బృందం సహాయంతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.లిఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ....లి ప్రజల సమస్యలు, అవసరాల కోసం, భద్రత కోసం ఒక అన్న లాగా కుటుంబ పెద్దలాగా పోలీస్ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకే కమీషనరేట్ పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుందని తెలియజేసారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ప్రజా శ్రేయస్సును ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఆదివాసి గ్రామస్తులకు, మహిళలకు పోలీసులపై ఉన్న సదాభిప్రాయాన్ని, ప్రభుత్వం పట్ల ఉన్న నమ్మకాన్ని మరింత పెంపొందేలా గ్రామస్తుల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. మారుమూల ఆదివాసీ గ్రామాల్లో అభివృద్ధికి చాలా దూరంగా బ్రతుకుతున్న ఆదివాసీలను అభివృద్ధి మార్గం వైపు పయనించేలా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని సిపి గారు తెలిపారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు తమ గ్రామంలో కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరడమైనది. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి ప్రజలు తమ ప్రశాంతమైన జీవితాన్ని శాంతియుత వాతావరణంలో గడిపేలాగా చూడడమే పోలీసుల ప్రధాన లక్ష్యం అని అన్నారు. చదువు, క్రీడల్లో ప్రతిభ కలిగిన యువకులను ప్రోత్సహించడానికి, పోలీస్ శాఖ అలాగే ప్రభుత్వం తోడుగా ఉంటుందని వారు పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని సూచించారు. ఎలాంటి సమస్యలు ఉన్నా స్థానిక పోలీసు అధికారులకు పల్లె నిద్ర కార్యక్రమం లో భాగంగా మీ వద్దకు వచ్చిన అధికారులకు తెలియజేసి వాటిని పరిష్కరించడం జరుగుతుంది అని గ్రామ ప్రజలకు తెలియజేశారు. గ్రామాల్లోని యువత బాగా చదువుకొని మంచి ఉద్యోగాల్లో చేరి, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని, తమ గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం అక్కడ పాల్గొన్న ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు అనంతరం వృద్ధులకు దుప్పట్లను, యువతకు వాలీబాల్ కిట్లను సిపి పంపిణి చేశారు.అనంతరం మెగా వైద్య శిబిరం లో కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు భోజన సౌకర్యం కల్పించడం జరిగింది.వైద్య సేవలు అందించడానికి వచ్చిన డాక్టర్ లను బృందానికి మరియు సీపీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సిఐ సుధాకర్, చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్, కోటపల్లి ఎస్ఐ రాజేందర్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ శివ కుటుంబానికి ఆర్థిక చేయూత

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 18 అక్షరం న్యూస్**




పెద్దపల్లి మండలం ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు అడెపు శివ(22) గత పన్నెండు రోజుల క్రితం ఆక్సిడెంట్ లో మరణించగా, బుధవారం మండలంలోని ధర్మాబాద్ గ్రామంలో వారి కుటుంబం సభ్యులకు జిల్లాలోని ఫోటో వీడియో గ్రాఫర్ల సహకారంతో 43,500/-రూ. ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఫోటో,వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లెర్ల ఉదయ్,పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,పెద్దపల్లి లక్ష్మన్,రంగు మోహన్,చింతల శ్రావణ్,కీర్తి అనిల్,సదయ్య,చందులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జాతీయ అవార్డు గ్రహీత దినేష్ ను సత్కరించిన ఏఐటియుసి నాయకులు

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి డిసెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ మరియు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు కామ్రేడ్ మద్దెల దినేష్ కు డిసెంబర్ 15 న డిల్లీ లో బహుజన సాహిత్య అకాడమీ జాతీయ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన 17 వ కాన్ఫరెన్స్ లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందజేసిన సందర్భంగా బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో దినేష్ ను ఏఐటియుసి నాయకులు శాలువా కప్పి పూలగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దినేష్ సేవలను గుర్తించి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ సంస్థ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు ఇవ్వడం పట్ల ఆయనను అభినందిస్తూ, బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యల కోసం , వారి అభివృద్ధి కోసం దినేష్ నిరంతరం కృషి చేయడం జరిగిందని, భవిష్యత్తులో దినేష్ మరిన్ని అవార్డులు అందుకోవాలని, ప్రజలకు మరిన్ని సేవలు అందించి వారి మన్ననలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి నగర కార్యదర్శి ఎర్రల రాజయ్య, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్, ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ సభ్యులు గంగారపు ప్రసాద్, తో పాటు నాయకులు గంగారపు చెంద్రయ్య, సిరిసిల్ల మల్లేష్, చిలుముల రాజయ్య, రాజేశ్వర్ రావు, ఈశ్వర్, నార్ల యాదగిరి, ఎలుకపెల్లి దుర్గయ్య, ఏఐటియుసి ఆఫీస్ సిబ్బంది పుల్లూరి రాంచందర్, గాజుల పునీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్టియు అగ్ర నేత యు రాములు స్థూపాన్ని

## కూల కొట్టడాన్ని నిరసిస్తూ ధర్నా.

**రామగుండం మున్సిపల్ అధికారులు రాములన్న స్తూపానికి స్థలం కేటాయించి నిర్మించి ఇవ్వాలి.**

**కె రాజన్న జిల్లా కార్యదర్శి, సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ.**

**జ్యోతి నగర్ ఎన్ టి పి సి డిసెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**






గత నాలుగు రోజుల క్రితం రామగుండం మున్సిపల్ అధికారులు మెడికల్ కాలేజ్ రోడ్డు వెడల్పు లో భాగంగా తొలగించిన అమరుడు ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు యు రాములు స్మారక స్థూపం కోసం స్థలం కేటాయించాలని ఐఎఫ్టియు నాయకులు డిమాండ్ చేశారు. బుధవారంతొలగించిన రాములు స్తూపానికి స్థలం కేటాయించి నిర్మించి ఇవ్వాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమోక్రసీ, ఐ ఎఫ్ టి యు జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కమిషనర్ కి మెమోరండం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె రాజన్న మాట్లాడుతూ.. కార్మిక నాయకుడు విప్లవ ట్రేడ్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి యు రాములు మార్చి.14-2004. సంవత్సరములో హత్య చేయబడ్డాడని, అతని జ్ఞాపకార్థం స్మారక చిహ్నంగా గోదావరిఖని మున్సిపల్ టీ జంక్షన్ వద్ద ప్రజలు, కార్మికులు స్వచ్ఛందంగా విరాళాలతో స్తూపాన్ని నిర్మాణం చేసుకొని, గత 20 సంవత్సరాలుగా ప్రతి ఏటా మార్చి 14వ. తేదీన కార్మికులు ప్రజలు తమ నాయకుడి సేవలు కొని యాడుతూ నివాళులు అర్పిస్తూ వర్ధంతి సభను జరుపుకుంటున్నామని తెలియజేశారు. ఈ స్మారక స్థూపాన్ని గోదావరిఖని మెడికల్ కాలేజ్ రోడ్ల వెడల్పు కోసం మున్సిపల్ అధికారులు యు రాములు స్థూపాన్ని తొలగించడం కార్మికుల, ప్రజల మనోభావాలను దెబ్బతీశాయని అధికారులు అతి ఉత్సాహంతో ఎలాంటి సమాచారం లేకుండా తెల్లవారుజామున స్థూపాన్ని కూల్చడాన్ని సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యు తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. మేము కానీ, మా పార్టీ కానీ, మా యూనియన్ కానీ. అభివృద్ధికి, విస్తరణకు, వ్యతిరేకం కాదని అయినను కార్మికుల తమ ప్రియతమ నాయకుడుగా యు రాములు స్థూపాన్ని విస్తరణలో భాగంగానేప్రత్యామ్నాయ స్థలాన్ని చూపించి నిర్మించి మాకు ఇవ్వగలని డిమాండ్ చేశారు. ఇప్పుడున్న స్తూపంకు కొంత దూరం జరిపి కట్టడం, లేదాఅంబేద్కర్ భవన నిర్మాణ స్థలం. పక్కన కానీ ఆర్ జీవన్ జిఎం కార్యాలయం ప్రక్కన కానీ బస్సు డిపో పక్కన ఎక్కడైనా ఒకచోట స్థలం కేటాయించి స్తూప నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్మ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ, ఐ ఎఫ్ టీ యూ నాయకులు ఏ వెంకన్న, ఈ నరేష్ ,చిలుక శంకర్, కొల్లూరి మల్లేష్, మెరుగు చంద్రయ్య, ఎం దుర్గయ్య, ఆర్ రాయమల్లు, సమ్మెట తిరుపతి, ఎం కుమార్, అజయ్, వి మల్లేష్, శ్రీనివాస్ ,ఎం కొమరయ్య, జి వెంకన్న, రాజ కొమురయ్య, ఐ సాంబయ్య,కుమార్, సమ్మయ్య, సదానందం, సతీష్.లతో పాటు 100.మంది పాల్గొన్నారు.

# గుడుంబా విక్రయిస్తున్న ఇరువురు తాసిల్దార్ ముందు బైండోవర్.

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), డిసెంబరు 18, అక్షరం న్యూస్.**



గుడుంబా విక్రయిస్తున్న ఇరువురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని తహసిల్దార్ ముందు బైండోవర్ పరిచినట్లు ఎక్సైజ్ సీ.ఐ గురునాథ్ రాథోడ్, ఎస్సై కె ఎస్ ఎస్ ఎన్ రాజు, లు తెలిపారు. కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని మల్యాల గ్రామానికి చెందిన బొల్లి సమ్మమ్మ గత నెలలో గుడుంబా అమ్ముతూ పట్టుబడగా తహసిల్దార్ ముందు హాజరు పరచడంతో ఒక లక్ష కూచికత్తుపై బైండోవర్ అయ్యారు.తిరిగి మరల గుడుంబా అమ్మి బైండోవర్ ఉల్లంఘించినందుకు నోటీసులు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదే గ్రామానికి చెందిన పల్లపు ఓదేలు గుడుంబా అమ్ముతూ పట్టుబడడంతో తాసిల్దార్ ముందు హాజరుపరచగా ఒక లక్ష రూపాయల పూచికత్తుపై బైండోవర్ అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ మాట్లాడుతూ ఇకముందు మండలంలో ఎవరైనా గుడుంబా తయారుచేసిన అమ్మిన ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందివ్వాలని గుడుంబా విక్రయదారులు తయారుదారుల పై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిరంజీవి సిబ్బంది రమణ, బీర్బల్, అరవింద్, దేవేంద్ర,లు పాల్గొన్నారు.

# నూతన జిల్లాలో కూడా కమిషన్ పిర్యాదు లు తీసుకోవాలి

## రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ పై ప్రయత్నం మానుకోకుంటే ఎమ్మెల్యే ల ఇండ్లు ముట్టడి చేస్తాం

## డా పసుల రాంమూర్తిజాతీయ అధ్యక్షులు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




మాలమహానాడు ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు జూపక సుదీర్ ఆధ్వర్యంలో తెలంగాణ ఎస్ సి వర్గీకరణ కమిషన్ జస్టిస్ మహ్మద్ శమిమ్ అక్తర్ కు వర్గీకరణ వద్దు అని పిర్యాదు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా హాజరు అయినా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి మాట్లాడుతూ వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగానికి విరుద్దంగా ఉంది అన్నారు 341 ఆర్టికల్ ద్వారా పార్లమెంట్ లో బిల్లు పెట్టాలని అన్నారు పార్లమెంట్ ద్వారా సాధ్యం కానీ వాటిని మనువాద బీజేపీ పార్టీ వారికీ అనుకూలంగా సుప్రీం కోర్టు ద్వారా లోపాయి కారి తనంతో చేయుంచు కుంటున్నాయని మండిపడ్డారు ఉదాహరణ రామమందిరం కూడ అదే పద్ధతి ని ఉపయోగించారు అన్నారు ఉమ్మడి జిల్లాలు నూతన జిల్లాలలో కూడా కమిషన్ పిర్యాదు లు తీసుకోవాలన్నారు సుప్రీం కోర్టు తీర్పే తప్పు మళ్ళీ కమిషన్ ఎందుకు అని మండిపడ్డారుసుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగం లోబడి పని చేయాలి కానీ రాజ్యాంగం ద్వారా సాధ్యం కానీ వాటిని సుప్రీం కోర్టు ద్వారా లోపాయి కారం చేస్తున్నవి ఎస్ సి వర్గీకరణ చేయాలంటే 341 ఆర్టికల్ ద్వారా సాధ్యమవుతుంది ఆలా పార్లమెంట్ సభ్యులు తిరస్కరించారు మనువాద బీజేపీ పార్టీ సుప్రీం కోర్టు ద్వారా రాష్టాలకు వర్గీకరణ చేసుకోవచ్చు అని చెప్పించి నట్లు భావిస్తున్నాము ఎస్ సి లు 15 శాతం నుండి 30 శాతం వరకు జనాభా పెరిగినాము ఆ ప్రకారం మ రిజర్వేషన్ పెంచాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారువర్గీకరణ ప్రయత్నం రాష్ట్ర ప్రభుత్వ విరామించు కోవాలి అన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అర్ష మల్లేష్ రాష్ట్ర కార్యదర్శి మధు జాతీయ మహిళ కార్యదర్శి జూపక పద్మ జగిత్యాల జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్ పెద్ద పల్లీ జిల్లా అధ్యక్షులు డా దేవి లక్ష్మి నర్సయ్య పెద్దపల్లి జిల్లా మహిళ అధ్యక్షురాలు దేవ భారతి జగిత్యాల జిల్లా మహిళ అధ్యక్షురాలు దాసం అనిత రాణి గుండెపు సారంగపాని గిద్ద శంకర్ మాదరి నరేందర్ జగిత్యాల జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు బొప్ప కళ్యాణి కరీంనగర్ జిల్లా కార్యదర్శి బొగం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ విగ్రహాన్ని పాలతో శుద్ధి చేసిన కాంగ్రెస్ నాయకులు

**బిఆర్ఎస్ నాయకులు భ్రమలో నుండి బయటకు రావాలి-పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్**



**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 18 అక్షరం న్యూస్**

బిఆర్ఎస్ నాయకులు రైతులు ప్రజల పట్ల కపట ప్రేమ చూపిస్తున్నారని వారు అధికారంలో ఉన్నప్పుడు రైతులతో అహంకారధోరణితో వ్యవహారించరాని పెద్దపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి అన్నారు మాజీ ఎమ్మెల్యే రైతుల అక్రమ అరెస్టులు అని వారిని విడుదల చేయాలని నిరసిస్తూ అంబేద్కర్ కి వినతి పత్రం ఇవ్వడం పట్ల పెద్దపెల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భూషణవేణి సురేష్ వారు మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండించారు బుధవారం రోజున ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు ఆదేశాల మేరకు పెద్దపల్లి బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం అపవిత్రం అయ్యిందని విగ్రహానికి పాలాభిషేకంతో శుద్ధిచేసి అంబేద్కర్ కి పూలమాలలు వేశారు ఈసందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ మరియు పెద్దపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొంకూరి అవినాష్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ పాలనలో ఖమ్మం జిల్లాలో పోడు భూము రైతులను పండించిన పంటను ధ్వంసం చేసి కూలి చేసుకునే ఆడవారు అని చూడకుండా వారిపై మరియు రైతులపై దాడి చేసి వారిని జైలుకు పంపిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది కాదా అని అన్నారు అంతేకాకుండా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని గద్దెనెక్కి 10 సంవత్సరాలు అయినా కూడా రుణమాఫీ చేయకపోవడం ప్రజలు గమనించారని రాక్షపాలనలో ప్రజలు ఎంత ఇబ్బందులు ఎదుర్కొన్నారో అందుకనే తెలంగాణ ప్రజలు గద్దె దింపారు అన్నారు అయినా కూడా మీకు ఇంకా మేము ప్రభుత్వంలో ఉన్నామని భ్రమలో ఉన్నారని వాస్తవంలోకి రావాలన్నారు అందుకనే కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేస్తూ ఉంటే మీకు నిద్ర పట్టక అవాకులు చేవకులు పేలుచున్నారు మీరు 10 సంవత్సరాలలో చేయని అభివృద్ధిని ముఖ్యమంత్రి ఒక్క సంవత్సరంలో రేవంత్ రెడ్డి చేసి చూపించారని ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదన్నారు అలాగే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 500 కే గ్యాస్ మరియు నిరుపేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు విద్యుత్ అందుబాటులో ఉండే విధంగా 200 యూనిట్లు వరకు కరెంటు ఫ్రీ అందిస్తున్నామన్నారు రైతులకు పండించిన పంటకు 500 వందల బోనస్ తో రైతుల ఆనందం వెరిజల్లుతుంటే మీరు తట్టుకోలేకపోతున్నారని అలాగే పేద ప్రజలకు వైద్యానికి ఆరోగ్యశ్రీ కింద పది లక్షలు అలాగే రాబోయే రోజుల్లో కౌలు రైతులకు 12 వేలఆర్థిక సాయం అందించనున్నారు ఇలా అభివృద్ధి పథకాలను ముందుకు తీసుకుపోయి రాష్ట్రంలో మంచి పరిపాలన అందిస్తుంటే బిఆర్ఎస్ నాయకులకు నిద్ర పట్టడం లేదని అసెంబ్లీలో ప్రజల బాగోగుల కొరకై మంచి సలహాలు ఇవ్వాల్సిన ప్రతి పక్ష నాయకుడే కరవైనాడని ప్రజలు ముక్కు మీద వేలువేసుకుంటున్నారు ఏద్దేవా చేశారు ఇప్పటికైనా ప్రజల పక్షాన ఉండి అభివృద్ధి కొరకై సలహాలు ఇవ్వాలని అలాగే పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో బిఆర్ఎస్ వారు 10 సంవత్సరాలలో చేయని అభివృద్ధి ఒక సంవత్సరంలో 1000 కోట్ల రూపాయలు తీసుకువచ్చి నిత్యం పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కొరకై పాటుపడుతున్న ఎమ్మెల్యే విజయరమణరావు చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక అబద్ధ మాటలను ప్రచారం చేస్తున్నారని మీరు ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో పెద్దపెల్లి నియోజకవర్గం లో ఎన్ని కోట్ల అభివృద్ధి చేశారో శ్వేత పత్రం విడుదల చేయాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు భూతగడ్డ సంపత్ ఎరుకల కల్పన రమేష్ తాడూరి పుష్పకళ శ్రీమాన్ పైడా పద్మ రవి మార్కెట్ డైరెక్టర్ మాడగోని శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి దొడ్డుపల్లి ఆజగదీష్ ఉపాధ్యక్షులు నాంసాని శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు తూముల మహేష్ సూత్రపు పరమేష్ బండ శ్రీనివాస్ పూదరి మహేందర్ ఉనుకొండ రాకేష్ పటేల్ కోదాడి భాస్కర్ అడపా సంతోష్ భాష తదితరులు పాల్గొన్నారు

# సిపిఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి -అదనపు కలెక్టర్ డి.వేణు

**లైఫ్ సేవింగ్ టెక్నిక్ సి.పి.ఆర్. చేసి నిండు ప్రాణం కాపాడాలి**
**సిపిఆర్ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**




**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ -18 అక్షరం న్యూస్‌బీ**

ప్రజల ప్రాణాలు సంరక్షించేందుకు ఉపయోగపడే సిపిఆర్ ప్రక్రియపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్.డి.ఆర్.ఎఫ్ ఇన్స్ట్రక్టర్ బబ్లు విశ్వాస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులకు నిర్వహించిన సిపిఆర్ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ,లి సిపిఆర్ ప్రక్రియ పై ప్రతి ఉద్యోగి అవగాహన కల్గి ఉండాలని అన్నారు. ఎన్.డి.ఆర్.ఫ్ సిబ్బంది విపత్కర పరిస్థితుల్లో సేవలు అందిస్తారని అన్నారు. ఇటీవల కాలంలోఆకస్మికంగా గుండెపోటు వచ్చి చాలామంది మరణిస్తు న్నారని, యువకులు కూడా గుండెపోటుతో మరణించడం విషాదకరమని, ఆకస్మిక గుండెపోటు సమయంలో సిపిఆర్ చేయడం వల్ల ప్రాణాలు సంరక్షించే అవకాశాలు 50 శాతం మెరుగవుతాయని అన్నారు. సిపిఆర్ చేసే విధానం, దానివల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ఎన్.డి.ఆర్.ఎఫ్ అవగాహన కల్పిస్తున్నారని, ప్రతి ఒక్కరూ సిపిఆర్ పై అవగాహన పెంచుకొని ఇతరులకు తెలియజేయాలని, సిపిఆర్ చేసి ఒక మనిషిని కాపాడడం వల్ల వారి కుటుంబానికి సైతం మేలు చేసిన వారవుతామని తెలిపారు. సిపిఆర్ చేసే విధానంపై కార్యక్రమంలో విపులంగా ఎన్.డి.ఆర్.ఎఫ్ ఇన్స్ పెక్టర్ బబ్లూ విశ్వాస్ వివరించారు. దేశంలో జరిగే విపత్కర పరిస్థితుల్లో ఎన.డి.ఆర్.ఎఫ్ బృందాలు పనిచేస్తాయని అన్నారు. అపస్మారక దశలో ఉన్న వ్యక్తిని ముందుగా సమతులంగా ఉన్న నేలపై వెల్లకిలా పడుకో బెట్టాలని, తర్వాత ఆ వ్యక్తి గడ్డాన్ని కొద్దిగా ఎత్తి పట్టుకోవాలని, దీనివల్ల శ్వాసక్రియ సాఫీగా సాగే వీలుందని, ఆ పై తల దగ్గరబెట్టి ఊపిరి తీసుకుంటున్నది లేనిది నిర్ధారణ చేసుకోవాలని, ఊపిరి తీసు కోవడం లేదని తెలిసిన తర్వాత ముక్కు రెండు రంధ్రాలను మూసివేసి నోట్లో నోరు ఉంచి గాలి ఊదాలనీ, ప్రాణం ఉన్నట్లు కదలిక కానీ, ఊపిరి తీసుకోవడం లేని సందర్భంలో ఛాతీపై ఒత్తిడి కలిగించేందుకు సిద్ధం కావాలని, ఛాతీ ఎముక క్రిందుగా మధ్యలో రెండు చేతులను ఉంచి క్రిందికి నొక్కడం, పైకి వదలడం చేయాలనీ, ఒకవైపు సి.పి.ఆర్. చేస్తూనే మరో ప్రక్క అంబులెన్స్ వాహనం తెప్పించాలని, సి.పి.ఆర్. లో చేతితో కంప్రెషన్ మొదలు పెట్టిన తర్వాత 100 నుండి 120 వరకు ప్రతి నిమిషానికి చేయాలనీ, ఇలా అంబులెన్స్ వచ్చే వరకు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష -పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి**

**ప్రతి రోజూ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించాలి -ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో రివ్యూ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి డిసెంబర్ 20 అక్షరం న్యూస్:**

రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షలలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ పై కలెక్టర్ సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూలి, రాబోయే మార్చి నెలలో జరిగే పదవ తరగతి పరీక్షల కోసం ఇప్పటినుండి ప్రణాళిక సిద్ధం చేసుకుని విద్యార్థుల స్థాయిని పెంచి వారి సామర్థ్యాల ప్రకారం మంచి ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, విద్యార్థులకు ప్రతిరోజు ఏదో ఒక సబ్జెక్టులో పరీక్ష పెట్టాలని, రాబోయే మూడు నెలల పాటు ప్రతి పదవ తరగతి విద్యార్థి పాఠశాలకు వచ్చే విధంగా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఉన్నత పాఠశాలలోనే హెడ్ మాస్టర్ ప్రతి సబ్జెక్టు ఉపాధ్యాయులు పిల్లలను దత్తత తీసుకొని పదవ తరగతి పరీక్షలకు ప్రిపేర్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఆరు, ఏడు తరగతుల విద్యార్థుల కోసం చివరి రెండు పీరియడ్లు రెమిడీయల్ క్లాసెస్ నిర్వహించాలని, ముఖ్యంగా రీడింగ్ స్కిల్ పెంచాలని, 8, 9వ తరగతి విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంచాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# గీతా కార్మికుని పరామర్శ



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 18 అక్షరం న్యూస్:**

మంథని మండలం రచ్చపెల్లి గ్రామానికి చెందిన కందునూరి తిరుపతి ఈనెల 03 వ తేదీన ఈత చెట్టు పైనుండి జారిపడి తీవ్ర గాయాలై కరీంనగర్ లోని గవర్నమెంట్ ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జ్ ఐ ఇంటికి రాగ మంగళవారం మాజీ ఉపసర్పంచ్ గౌడ సంఘం అధ్యక్షులు గుర్రం సదానందం గౌడ సంఘం సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించాలి. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు వడ్లకొండ శ్రీనువాస్, శింశెట్టి మేగిళి, పడల మల్లేష్, వడ్లకొండ రామస్వామి, తాళ్లపెల్లి బాపు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) డిసెంబర్ 18 అక్షరం న్యూస్:**

రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు ఆదేశాల మేరకు రామగుండం-3 అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు బుధవారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 161 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 43 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 08 మంది ఉద్యోగులు హాజరై, 07 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఎస్వోటుజియం జి.రఘుపతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు డి.టి.రావు, సత్రం సమ్మయ్య, విభాగాధిపతి బి.సుదర్శనం, డి.పి.ఎం.గుర్రం శ్రీహరి, క్వార్టర్ల విభాగం సిబ్బంది మహేందర్, సదయ్య పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి బాక్సింగ్ పోటీలకు గాయత్రి విద్యార్థి ఎంపిక

**పెద్దపల్లి టౌన్ డిసెంబర్ 18 అక్షరం న్యూస్**




పెద్దపల్లి గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలకు చెందిన పీజీ సెకండియర్ చదువుతున్న అప్పన్నపేట గ్రామానికి చెందిన పిడుగు శ్రీకాంత్ ప్రతిష్టాత్మకమైన ఆల్ ఇండియా సౌత్ జోన్ యూనివర్సిటీ స్థాయి బాక్సింగ్ పోటీల్లో ఎంపిక కావడం గర్వంగా ఉందని కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు డిసెంబర్ 25,2024 నుండి జనవరి 05/2025 వరకు పంజాబ్ లో జరిగే పోటీలకు హాజరు అవుతున్నారని ఈ ఘనత సాధించడానికి కళాశాల అన్ని రకాలుగా సహకరిస్తుందని తెలిపారు క్రీడారంగంలో గాయత్రి కళాశాల విద్యార్థులు దక్కించు కుంటున్న ఈ గుర్తింపు విద్యా క్రీడా రంగాలలో స్ఫూర్తి దాయకంగా నిలిచేలా చేస్తుందన్నారు అదేవిధంగా ప్రిన్సిపల్ అధ్యాపకులు విద్యార్థులు అతని విజయవంతమైన ప్రదర్శన కోసం ఆసక్తికరంగా ఎదురుచూస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జే.రవీందర్ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ మహిళా శక్తి పథకానికి మైనార్టీ మహిళలు దరఖాస్తు చేసుకోండి

**- కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి రహీం ఖాన్**



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, డిసెంబర్ 18 అక్షరం న్యూస్:**

కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ముస్లిం మైనార్టీ వర్గాల్లోని పేద మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు రూపొందించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత కుట్టు మిషన్లు అందించబడు తున్నాయని కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండి రహీం ఖాన్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలంటే 18 నుండి 55 సంవత్సరాల వయస్సు కలిగి ఆదార్ కార్డ్, ఓటర్ ఐడి కార్డుతో పాటు కనీస విద్యార్హత 5వ తరగతి కలిగి ఉండాలన్నారు. తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు ఇవి రెండూ లేని వారు గ్రామీణ ప్రాంతాలలోని వారైతే రూ. 1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంతాలలో రూ. 2 లక్షల లోపు ఆదాయ ధృవీకరణ పత్రం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి పొంది ఉండాలన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన శిక్షణా సంస్థలు, లేదా తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా టైలరింగ్ కోర్సులో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని మైనార్టీ వర్గాలకు చెందిన ముస్లిం, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేద మైనార్టీ మహిళలకు, విడాకులు పొందిన వారికి, వితంతువులు, ఒంటరి మహిళలు, అనాధలకు తొలి ప్రాధాన్యత కల్పించబడుతుందన్నారు. అర్హత కలిగిన మహిళలు తొందరగా తమ పాస్ పోర్టు ఫోటో తో డిసెంబర్ 31లోపు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ ప్రక్రియ అనంతరం హార్డ్ కాపీలను డౌన్లోడ్ చేసుకుని సంబందిత ధృవీకరణ పత్రాలను జతపరచి ఆయా జిల్లాలలో గల మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయాలలో సమర్పించాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

# వరి కొయ్యలను కాల్చకుండా భూసారాన్ని పరిరక్షించుకుందాం..

**వ్యవసాయ విస్తరణ అధికారి బాలబత్తుల శిరిణ్మయి – వరి కొయ్యలను, పత్తి కట్టెను కాల్చడం ద్వారా జరిగే నష్టాలపై రైతులకు అవగాహన...**



**ఖమ్మం /తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**

వరి కొయ్యలను, పత్తి కట్టెను పొలాలు, చేనులలో కాల్చడం వలన భూసారాన్ని కోల్పోవడంతో పాటు వాతావరణ కాలుష్యం, మనుషుల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని ఖమ్మం అర్బన్ వ్యవసాయ విస్తరణ అధికారి శిరిణ్మయి అన్నారు.వీవీ పాలెం క్లస్టర్ లో బుధవారం వరి కొయ్యలను, పత్తి కట్టెను పొలాలలో కాల్చడం వల్ల జరుగు అనర్థాలపై రైతులకు వివరించారు. ఈ సందర్భంగా శిరిణ్మయి మాట్లాడుతూ.. వానాకాలంలో ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసే పంటల్లో వరి, పత్తి ప్రధానమైనవి అన్నారు. సాగు చేసే పంటల్లో సుమారు 80-90 శాతం పంట వ్యర్థాలు అవశేషాలు వరి, పత్తి నుండి ఉత్పత్తి అవుతున్నాయి. సుమారుగా ఒక హెక్టార్లో పండించిన వరి నుండి 6-7.5 టన్నులు, పత్తి నుండి 2-3 టన్నులు ఉత్పత్తి అవుతున్నాయి. పంటలు కోసిన 30-40% వరి కొయ్యలను, 90-95% పత్తి మోళ్లను కాల్చడం జరుగుతుందన్నారు

"పంట అవశేషాలను తగలబెట్టడం వలన జరిగే నష్టాలు"ఒక టన్ను వరిగడ్డి కాల్చడం వల్ల 5.5 కిలోల నత్రజని, 2.3 కిలోల భాస్వరం, 25 కిలోల పొటాషియం, 1.2 కిలోల సేంద్రియ కార్బన్ కోల్పోవడం జరుగుతుందన్నారు. అదేవిధంగా 60 కిలోల కార్బన్ మోనాక్సైడ్, 1460 కిలోల కార్బన్ డయాక్సైడ్, 199 కిలోల బూడిద, 2 కిలోల సల్ఫర్ డయాక్సైడ్ వాతావరణంలోకి విడుదలై వాయు కాలుష్యం అవుతుందన్నారు. మానవుల ఊపిరితిత్తులకు సమస్యలు కలిగించే క్యాన్సర్ కారకాలు విడుదలవడం జరుగుతుందన్నారు. మండే అవశేషాల నుండి వచ్చే వేడి నేల ఉష్ణోగ్రతను పెంచి నేలలో ఉండే ప్రయోజనకరమైన సూక్ష్మ జీవులు మరణిస్తాయన్నారు.. గ్రీన్ హౌస్ వాయువులు, ఇతర విష వాయువులు విడుదలైన వాతావరణంలో మార్పులు జరగటం అవుతుందన్నారు.పంట అవశేషాలను కాల్చకుండా పంటల నుండి వచ్చే అవశేషాలు ఏ విధంగా వినియోగించుకోవాలి. స్వల్పకాలిక వరి రకాలను ఎన్నుకోవడం ద్వారా త్వరగా కోతలు చేపట్టి పంట వ్యర్థాలను నేలలోనే కలియదున్నాలన్నారు. వరిగడ్డిని తొందరగా 15 నుండి 20 రోజులలోపు కుల్లడానికి సింగిల్ సూపర్ పాస్ఫేట్ లేదా సూక్ష్మజీవుల నుండి తయారుచేసిన పదార్థాలను ఉపయోగించి త్వరగా పంటను వేసుకోవచ్చున్నారు. కొయ్యకాళ్లను భూమిలో కలియదున్నితే గడ్డి ద్వారా పోషకాలు తిరిగి నేలకు చేరుతాయని, పొలం దున్నే 10 రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలని, తర్వాత ఎకరాకు 50 కిలోల సూపర్ ఫాస్ఫేట్ చల్లడం ద్వారా భూమిలో సేంద్రీయ పదార్థాల స్థాయిని పెంచవచ్చున్నారు. ఒక హెక్టారు పత్తి పంట నుండి సుమారుగా 2 టన్నుల అవశేషాలు ఉత్పత్తి అయితే, కాల్చడం వలన 12.4 - 20 కిలోల నత్రజని, 1.6 కిలోల భాస్వరం, 12.2-13.6 కిలోల పొటాష్ భూమికి అందకుండా వృదా అవుతుంది గనుక ప్రత్తి మోళ్లను రోటవేటర్ లేదా షెడ్డర్ తో భూమిల్లో కలియదున్నాలన్నారు.ఈ విధంగా ఎంతో విలువైన పంట అవశేషాలను తగలబెట్టకుండా వ్యవసాయంతో సద్వినియోగం చేయడం ద్వారా ఇటు భూసారం పెరిగి వాతావరణ కాలుష్యం తగ్గి, ఎరువుల మోతాదును తగ్గించుకొని, ఖర్చు తగ్గే విధంగా లాభసాటిగా మార్చుకోవాలని ఏఈఓ శిరిణ్మయి రైతు సోదరులకు వివరించారు.



## చలో రాజ్ భవన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే మక్కాన్సింగ్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి డిసెంబర్ 18 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

దేశ ప్రతిష్టను దెబ్బతినేలా అదాని ఆర్థిక అవకతవకలు మరియు మణిపూర్ లో వరుసగా జరిగిన అల్లర్లు విధ్వాంసాలపై మోడీ ప్రభుత్వం ఇప్పటివరకు అక్కడికి వెళ్లకపోవడం పై ఏఐసిసి ఇచ్చిన పిలుపుమేరకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులు రోడ్డుపై బైఠాయించారు. ఈ కార్యక్రమంలో మక్కాన్సింగ్ ముఖ్యమంత్రి వెంట ఉన్నారు.

## పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసిన..

### జిల్లా మైనింగ్ ఏడి శ్రీ సాయినాథ్





**ఖమ్మం/తల్లాడ ఏన్కూర్ 17 (అక్షరంన్యూస్)**

కెజిబివి మధ్యాహ్నం భోజనం పరిశీలన బుధవారం ఏన్కూర్ లోని కేజీబీవీ ని మండల స్పెషల్ ఆఫీసర్ మరియు జిల్లా మైనింగ్ ఏడి శ్రీ సాయినాథ్ పరిశీలించారు. భోజనాన్ని, పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తపరిచారు. కేజీబీవీ విద్యార్థి నులతో మాట్లాడి భోజనం ఎలా ఉందో తెలుసుకున్నారు.వీరి వెంట మండల అభివృద్ధి అధికారి ఎస్ రమేష్ , ఏన్కూర్ స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే. సైదయ్య ,ఉపాధ్యాయులు నరసింహారావు ,కేజీబీవీ సిబ్బంది ఉన్నారు.

## జోనబోయిన పాపయ్య కుటుంబాన్ని పరామర్శించిన మేకల మల్లి బాబు యాదవ్..

**ఖమ్మం/తల్లాడ డిసెంబర్ 18 (అక్షరంన్యూస్)**

జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ నాయకులు చిమ్మపూడి గ్రామానికి చెందిన జోనబిన పాపయ్య యాదవ్ కుమారుడు వెంకటేష్ ఇటీవల అకాల మరణం చెందాడు.వారి కుటుంబాన్ని అఖిలభారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పరామర్శించి, మృతుడు వెంకటేశు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చేతికి అంది వచ్చిన కొడుకు 25 సంవత్సరాల వయసులో కుమారుడు చనిపోవడం ఏ తల్లిదండ్రుల కైనా చాలా బాధాకరంగా ఉంటుందని, ఇది చాలా దురదృష్టకరమైన విషయమని విచారం వ్యక్తం చేశారు . కుమారుని ఆత్మకు శాంతి చేకూరాలని, పాపయ్య కు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు బట్టు కోటేశ్వరరావు, జోన బోయిన అచ్చయ్య ఎర్ర దామోదర్ రెడ్డి, జాన బోయిన నవీన్,బట్ట లాలయ్య, జోన బోయిన సందీప్, పల్లపాటి అచ్చయ్య, శెట్టి నరేష్, తెల్లబోయిన ఉపేందర్, సత్తి రాజు, షేక్ జానీ మియా, జోన బోయిన వెంకటమ్మ, మంగమ్మ, అల్లం ఉష, గణపారపు పార్వతి, ఎనిశెట్టి లలిత, ఎనిశెట్టి నాగమణి, షేక్ జాన్ బి, బంధువులు మరియు తదితరులు పాల్గొన్నారు.





# భళా బ్రెజిల్ నట్స్...



రాధ స్నేహితురాలి ఇంటికి వెళ్లినప్పుడు ఆమె తినమంటూ బౌల్‌లో వేసి ఇచ్చిన నట్స్‌ను చూసి కాసేపు ఆశ్చర్యపోయింది. అందులో బాదం, పిస్తా, జీడిపప్పులతోపాటు కొన్ని కొత్త నట్స్ కూడా కనిపించడంతో వాటిని నోట్లో వేసుకోవడానికి ఆలోచించింది.ఏంటా అని ఆరా తీసి అవి ఆరోగ్యానికి మేలు చేసే బ్రెజిల్ నట్స్ అని తెలుసుకుంది.అసలింతకీ ఈ నట్స్ ప్రత్యేకత ఏంటంటే...ఆరోగ్యం మీద శ్రద్ధ పెరగడంతో ఈమధ్య చాలామంది రోజూ రకరకాల నట్స్‌నీ ఆహారంలో భాగం చేసుకుంటున్నారు. అందులోనూ శరీరానికి కావాల్సిన పోషకాల్ని అందించే వాటినే ముందు వరసలో ఉంచుకుంటున్నారు. అందుకు తగ్గట్టుగానే విదేశాల్లో మాత్రమే కనిపించే ఎండుఫలాల్లోని వెరైటీ రకాలూ మన దగ్గరా దొరుకుతున్నాయి. ఈ బ్రెజిల్ నట్స్ కూడా అలా వచ్చి చేరినవే.అదాటున చూస్తే సగం పొట్టుతీసిన పెద్ద పెద్ద పల్లీల్లా కనిపించే ఈ బ్రెజిల్ నట్స్ అమెజాన్ అడవుల్లోనే ఎక్కువగా పెరుగుతాయి. అందుకే దీనికా పేరు పెట్టారు. దాదాపు 160 అడుగుల ఎత్తు ఉండే బ్రెజిల్ నట్ చెట్టుకి కొబ్బరి కాయంత సైజున్న పెద్ద పెద్ద గుండ్రని చెక్క బంతుల్ని పోలిన కాయలు కాస్తాయి. వాటిని పగలగొడితే లోపల గట్టి పెంకుతో ఉన్న 10 నుంచి 24 వరకూ బ్రెజిల్ నట్స్ బయటకొస్తుంటాయి. ఒకప్పుడు దక్షిణ అమెరికాలో మాత్రమే ప్రసిద్ధి చెందిన ఈ గింజలు- వాటి వల్ల కలిగే ఆరోగ్యకరమైన లాభాలు తెలిసి ప్రపంచ వ్యాప్తంగా పాకిపోయాయి. వెన్నలాంటి కమ్మని రుచితో అందరికీ నచ్చేస్తున్నాయి.

**అందం - ఆరోగ్యం!**

ఆహారంలో అరుదుగా లభించే సెలీనియంకి ఇవి మంచి వనరు. ఒక్కగింజ నుంచి 96 మైక్రోగ్రాముల సెలీనియం లభిస్తుంది. మిగతా నట్స్ అన్నింటిలో కన్నా ఇందులోనే ఎక్కువగా ఉండే సెలీనియం- థైరాయిడ్ గ్రంథి సక్రమంగా పనిచేసేలా చూస్తుంది. ఈ నట్స్‌లో మెగ్నీషియం, మాంగనీస్, విటమిన్ బీ1, బీ6, ఇ-విటమిన్, కాల్షియం, కాపర్, జింక్, ఫాస్ఫరస్ ఖనిజాలు కూడా దండిగా ఉంటాయి.బరువు తగ్గాలనుకునేవారు ఆహారంలో వీటిని భాగం చేసుకోవచ్చు. ఈ నట్స్‌లోని ప్రొటీన్లూ, పీచూ అందుకు ఎంతగానో సాయపడతాయి. ఇంకా జీర్ణ సంబంధ వ్యాధుల్నీ దరిచేరనివ్వవు.ఈ గింజల్లో ఉండే మంచి కొవ్వులు గుండె ఆరోగ్యానికీ ఎంతో మేలు చేస్తాయి.శరీర కణాల్ని ఆరోగ్యంగా ఉంచే ఈ నట్స్- క్యాన్సర్‌ని నివారించడంలోనూ కీలక పాత్ర పోషిస్తాయి.కండరాల ఆరోగ్యానికీ, ఎముకల బలానికీ ఇవి చక్కని ఎంపిక.

మనకు ఎంతో అవసరమైన ఒమేగా-3 ఫ్యాటీ ఆమ్లాలూ ఈ పప్పుల్లో అధికం.వీటిల్లోని ఎలాజిక్ ఆమ్లం శరీరంలోని వ్యర్థ పదార్థాల్ని బయటకు పంపించడంలో తోడ్పడుతుంది.బ్రెజిల్ నట్స్ పురుషుల్లో సంతాన సాఫల్యతనీ పెంచుతాయట. ఇంకా ఇందులోని ఎల్-అర్జినిన్ బట్టతలనీ అడ్డుకుంటుంది.ఆందోళన, ఒత్తిడితో ఉండేవాళ్లు ఈ నట్స్ తింటే మెదడులో సెరటోనిన్ పెరిగి మంచి నిద్ర పడుతుంది. రకరకాలుగా...ఎన్నో విధాలుగా శరీరానికి మేలు చేస్తూ పోషకాల గనిగా పేరు తెచ్చుకున్న ఈ బ్రెజిల్ నట్స్- రకరకాల ఉత్పత్తుల్లానూ వచ్చాయి. వీటితో తయారుచేసిన నట్ పౌడర్, చాక్లెట్ కోటెడ్ నట్స్, సిరప్, బటర్‌లాంటివెన్నో అందుబాటులో ఉన్నాయి. ఇంకా బ్రెజిల్ నట్ ఆయిల్, క్రీమ్స్, సబ్బులూ, షాంపూలూ, కండిషనర్లూ...ఇతర సౌందర్య ఉత్పత్తులూ దొరుకుతున్నాయి. ఎన్ని పోషకాలతో ఉన్నా ఆరోగ్యానికి ఎంత మేలు చేసినా... అతిగా తినడం మంచిది కాదు. డాక్టర్‌ని సంప్రదించి రోజుకు రెండు గింజలు తీసుకుంటే చాలు.

# ఈ కాలంలో తులసి, పుదీనా టీ తాగితే

జలుబు,దగ్గు, గొంతునొప్పి తగ్గుతుంది.

చాలా మంది సహజసిద్ధమైన హోం రెమెడీస్‌ని ఉపయోగించడానికి ఇష్టపడరు. చాలా సందర్భాలలో, ఇంటి నివారణలు ప్రభావవంతంగా ఉన్నాయని నిపుణులు అంటున్నారు. వైరల్ జ్వరాలకు సాధారణంగా ఇంటి నివారణలు బాగా పనిచేస్తాయి.నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇంటి నివారణలలో తులసి మొక్క ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. తులసి మొక్కలోని అన్ని భాగాలు ఔషధ గుణాలతో నిండి ఉన్నాయి.ఆయుర్వేదం ప్రకారం, తులసి ఆకులు ప్రకృతి యొక్క ఉత్తమ యాంటీబయాటిక్స్. కథ నుండి ఛాతీ ఔషధతైలం వరకు అనేక భారతీయ గృహ నివారణలలో ఇవి సాధారణంగా ఉపయోగించే పదార్థాలలో ఒకటి. రోజూ ఖాళీ కడుపుతో రెండు మూడు తులసి ఆకులతో రోజు ప్రారంభించాలని కూడా సిఫార్సు చేయబడింది. రోగనిరోధక శక్తిని పెంచడానికి మరియు కాలానుగుణ ఫ్లూ మరియు వైరస్‌ల నుండి సురక్షితంగా ఉండటానికి తులసి ఆకులను ఉపయోగించే కొన్ని మార్గాలు ఇక్కడ ఉన్నాయి.తులసి మరియు పుదీనా తులసి మరియు పుదీనాకు జలుబు, దగ్గు, ఉబ్బసం, కఫా రుగ్మతలు మరియు ఇతర గొంతు వ్యాధులను తక్షణమే నయం చేసే శక్తి ఉంది.ఈ చలికాలంలో ఇంట్లో ఒక్కరైనా జలుబు చేసి మంచాన పడుతున్నారు. తులసి మరియు పుదీనాను మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల ఈ సీజనల్ మార్పును ఎదుర్కోవడానికి సహాయపడుతుంది.జలుబు, దగ్గు, ఉబ్బసం మరియు ఇతర గొంతు వ్యాధులను తక్షణమే నయం చేసే శక్తి తులసికి ఉంది. అలాగే జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. తాజా వాసన పుదీనా ఆకులు జలుబు మరియు కఫా రుగ్మతలకు మంచివి. మరి దీనితో టీ ఎలా తయారు చేయాలో చూద్దాం.



**కావాల్సిన పదార్థాలు:** తులసి - 4 రెమ్మలు,పుదీనా - 4 రెమ్మలు,నీరు - 200 మి.లీ,తేనె / తాటి బెల్లం / నల్ల ఎండుద్రాక్ష - అవసరమైన పరిమాణం,

**తయారుచేయు పద్ధతి:** -తాజా తులసి మరియు పుదీనా రెండింటినీ బాగా కడగాలి. తర్వాత రెండింటినీ ఒక గ్లాసు నీళ్లలో వేసి మరిగించాలి.రసం బాగా ఉడికిన తర్వాత వడగట్టి అందులో తేనె లేదా తాటి బెల్లం, లేదా కలకండ లేదా ఎండుద్రాక్ష కలిపి తాగాలి.

**అదనపు గమనిక:** తులసి, పుదీనా సమపాళ్లలో తీసుకుని నీడలో ఆరబెట్టి పొడిగా ఉంచుకుంటే, అవసరమైనప్పుడు టంబ్లర్ కు 1/2 టీస్పూన్ చొప్పున తాగవచ్చు.

# సీఎం కప్ రాష్ట్ర స్థాయి పోటీలకు సైనిక్ స్కూల్ విద్యార్థుల ఎంపిక



చొప్పదండి/ కరీంనగర్,డిసెంబర్ 18 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ లో జరిగిన చీఫ్ మినిస్టర్ కప్ జిల్లా స్థాయి పోటీలలో చొప్పదండి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల రుక్మాపూర్ కు చెందిన మాస్టర్ సిద్దార్థ, సురేష్, చంద్రశేఖర్, రాము ఇంటర్మీడియట్ మొదటి సంసత్స రం విద్యార్థులు రేజ్లింగ్ లో, మాస్టర్ నరేష్, రోహిత్, రవిచంద్ర లు బాక్సింగ్ లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరిని పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసీ రావు, ప్రిన్సిపల్ జి కాళహస్తి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రమోద్ రాజు , పీడీ ఇనాక్ బాలసుందర్రావు,పీఈటీ విక్రమ్, సిబ్బంది అభినందించారు.

## సీఎమ్ కప్ పోటీలలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన సైనిక్ స్కూల్ విద్యార్థి



చొప్పదండి/ కరీంనగర్,డిసెంబర్ 18 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ లో జరిగిన చీఫ్ మినిస్టర్ కప్ జిల్లా స్థాయి పోటీలలో చొప్పదండి మండలము లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల రుక్మాపూర్ కు చెందిన మాస్టర్ కే.అక్షయ్ ఇంటర్మీడియట్ రెండో సంసత్సరం విద్యార్థి జావిలైన్ త్రోలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసీ రావు, ప్రిన్సిపల్ జి కాళహస్తి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రమోద్ రాజు , పీడీ ఇనాక్ బాలసుందర్రావు,పీఈటీ విక్రమ్, సిబ్బంది అభినందించారు.

# ఎన్డీఏ కి ఎంపికైన రామడుగు సిద్దార్థకి సన్మానం

**సన్మానం సైనిక్ స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు**



చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 18 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ స్కూల్ రుక్మాపూర్ విద్యార్థి కాడేట్ రామడుగు సిద్దార్థ నేషనల్ డిఫెన్స్ అకాడమీ లో ఎయిర్ ఫోర్స్ వింగ్ కు ఎంపికైన సందర్భంగా సిద్దార్థను,తల్లిదండ్రులు రామడుగు మల్లయ్య, జమున లను సైనిక్ స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు శాలువాలతో సత్కరించి అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా సిద్దార్థ మాట్లాడుతూ తను కష్టపడి చదివిన దానికి తోడు,గురువుల ప్రోత్సాహం తో తను ఈ స్థాయికి ఎదిగానని అన్నారు.డైరెక్టర్, ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సిద్దార్థ సక్సెస్ ను విద్యార్థులందరు స్ఫూర్తిగా తీసుకొని రాణించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కర్నల్ కేసీ రావు, ప్రిన్సిపాల్ జీ.కాళహస్తి, సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ కే.శ్రీనివాస్, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ ప్రమోద్ రాజు,పేరెంట్స్ కమిటీ చైర్మన్ భూత్కూరి శంకర్,మెంబెర్స్ సంపత్, సదానందం,సిబ్బంది పాల్గొన్నారు.

# గామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల పంపిణీ



చొప్పదండి/ కరీంనగర్, డిసెంబర్ 18( అక్షరం న్యూస్ )

గామ ఫౌండేషన్ సీఈవో దుర్గా ప్రసాద్ ఆదేశాల మేరకు

గామా ఫౌండేషన్ లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకి ఆహార భద్రత లో భాగంగ బుదవారం రోజున గామా ఫౌండేషన్ ప్రాజెక్ట్ డెరైక్టర్ జోగు పౌలు(నర్సయ్య) ,గామా ఫౌండేషన్ చొప్పదండి ప్రధాన కార్యదర్శి పొత్తూరి సురేష్, ఉపాధ్యక్షులు గజ్జెల సతీష్ ల ఆధ్వర్యం లో చొప్పదండి మండలం రాగం పేట గ్రామంలో 10 కుటుంబాలకి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఇట్టి కార్యక్రమంలో ఎంసీవో లు లత,శిరీష,శైలజ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముత్తారం మండల కేంద్రంలో ఆగని దౌర్జన్యాల పర్వం...!

- ఆర్థిక లావాదేవీలే దౌర్జన్యాలకు మూలం..
- సమాజంలో వ్యక్తి స్వేచ్ఛ ,గౌరవ మర్యాదలకు భంగం కలిగిస్తున్న వడ్డీ వ్యాపారులు .



పెద్దపెల్లి జిల్లా/ ముత్తారం ,డిసెంబర్ 18 /(అక్షరం న్యూస్ ) : గత వారం ముత్తారం మండల కేంద్రంలో టిఫిన్ సెంటర్ యజమానిపై చిట్టి నిర్వాహకుడు దౌర్జన్యం చేసి షట్టర్ కు తాళం వేసిన ఘటన మరవకముందే మరొక ఘటన చోటు చేసుకుంది. ముత్తారం మండల కేంద్రానికి చెందిన ఓ యువ రైతు శాతరాజు పల్లి శివారులో గల తన పట్టా భూములో అద్దె ట్రాక్టర్ ట్రాక్టర్ సహాయంతో వ్యవసాయ పనులు చేసుకుంటుండగా ఇదే గ్రామానికి చెందిన ఓ వడ్డీ వ్యాపారి వ్యవసాయ పనులకు ఆటంకం కలిగిస్తూ దౌర్జన్యంగా తన పట్టా భూములోకి వచ్చి పొలం దున్నుతున్న అద్దె ట్రాక్టర్ ను అడ్డగించి ఈ పొలం దున్నవద్దు అంటూ ట్రాక్టర్ డ్రైవర్ను బెదిరించి భూ యజమానితో తీవ్ర వాగ్వాదానికి దిగాడు . ఈ ఘటనపై రైతు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తన అన్న ఆ వడ్డీ వ్యాపారి వద్ద కొంత డబ్బు అప్పుగా తీసుకున్న కారణంగా వారి అన్నదమ్ముల ఇరువురు భూములు కలిసి ఉండటంతో తన అన్న చెల్లించవలసిన డబ్బును చెల్లించే వరకు అన్నదమ్ముల ఇద్దరు భూమిని దున్న నివ్వను అంటూ మీ అన్న చెల్లించవలసిన డబ్బును నువ్వు చెల్లించవలసిందిగా లేదంటే మీ అన్న భూమితో సహా నీ వ్యవసాయ భూమిని కూడా దున్ననివ్వను అంటూ తీవ్ర వాగ్వాదానికి దిగడంతో భయాందోళనతో భూ యజమాని పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 100కు డయల్ చేసి ఫిర్యాదు చేయగా ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని వడ్డీ వ్యాపారిని అదుపులోకి తీసుకొని విచారించగా తన అన్న ఇవ్వవలసిన బాకీ డబ్బులు రాబట్టడానికై ఇలాంటి చర్యకు పాల్పడినట్టు తెలిపాడు. తదనంతరం వడ్డీ వ్యాపారిని భూ యజమానిని పోలీస్ స్టేషన్కు రావలసిందిగా పోలీస్ కానిస్టేబుల్ హుకుం జారి చేయడంతో దౌర్జన్యం చేసిన వడ్డీ వ్యాపారి తో పాటు భూ యజమానిని స్టేషన్కి రమ్మనడం పై భూ యజమాని విస్తు పోయాడు. బాధితుని పట్ల పోలీస్ కానిస్టేబుల్ వ్యవహరించిన తీరుపై ఆవేదన వ్యక్తం చేశాడు. తరచుగా ఇలాంటి ఘటనలు మండల కేంద్రంలో చోటు చేసుకోవడం పట్ల స్థానికులు దిగ్భ్రాంతికి గురవుతున్నారు. ఆర్థిక లావాదేవీలు ఉన్నాయన్న నెపంతో ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడకుండా పోలీసు శాఖ వారు గ్రామాలలో ఆర్థిక లావాదేవీల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. లేదంటే హింసాత్మక ఘటనలు చోటుచేసుకుని సమాజంలో శాంతిభద్రతలు కొరవడే ప్రమాదం లేకపోలేదు అని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పోలీసు శాఖ ఇలాంటి సంఘటనలు పునామృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పంటల సాగు విధానం పై రైతులకు అవగాహన

**అవగాహనా కల్పించిన వ్యవసాయ శాఖ అధికారులు**



చొప్పదండి/ కరీంనగర్, డిసెంబర్ 18 (అక్షరం న్యూస్ )

రైతు నేస్తం కార్యక్రమం లో ఆరుతడి పంటలు సాగు విధానం ,లాభాలు ఎరువుల యాజమాన్యం ,తెగులు, పురుగుల నివారణ పైన రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి భాగ్యాలక్ష్మి, ఏడీఏ ప్రియదర్శిని , చొప్పదండి మండల వ్యవసాయ అధికారివంశీ కృష్ణ, ఏఈవో లు, రైతులు ,పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రానికి బీరువా బహుకరణ

**బహుకరించిన తోడుపునూరి లక్ష్మయ్య**



చొప్పదండి/ కరీంనగర్, డిసెంబర్ 18( అక్షరం న్యూస్ )

లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి ఆధ్వర్యంలో దాత లయన్ తొడుపునూరి లక్ష్మయ్య సహకారంతో కీర్తిశేషులు తొడుపునూరి భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం చొప్పదండి పట్టణంలోని రాంనగర్ అంగన్వాడీ సెంటర్ కు బీరువాను అందించారు.ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ సభ్యులు, అంగన్వాడీ కేంద్రం టీచర్ దండే మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఏకసభ్య సమావేశం కి వి నతిపత్రం అందచేత

**వినతిపత్రం అందచేసిన ఏమ్మార్పీఎస్ యూత్ జిల్లా అధ్యక్షులు దీకొండ కుమారస్వామి**



చొప్పదండి కరీంనగర్ డిసెంబర్ 18( అక్షరం న్యూస్ )

ఎస్సీ వర్గీకరణ ఏక సభ్య బహిరంగ సమావేశం కోసం కరీంనగర్ కి విచ్చేసిన ఏక సభ్య కమీషన్ సభ్యులు జస్టిస్ డాక్టర్ షమిమ్ అక్తర్ ని బుధవారం రోజున ఎమ్మార్పీఎ స్ యూత్ జిల్లా అధ్యక్షులు దీకొండ కుమార స్వామి కలిసి వినతిపత్రం అందించారు. ఎస్సీ వర్గీకరణ చేయాల్సిన ఆవశ్యకత గూర్చి వినతిపత్రం లో కుమారస్వామి పేర్కొన్నారు.

# మృతుని కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం

**ఆర్థిక సహాయం అందచేసిన పీఏసీ ఎస్ ఉపాధ్యక్షులు ముద్దం మల్లేశం**



చొప్పదండి/ కరీంనగర్,డిసెంబర్ 18 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణం లోని చుంచు భూమయ్య అనారోగ్య కారణాల వలన చనిపోయినాడు.అతనికి ఇద్దరు పిల్లలు. వారి ఆర్థిక పరిస్థితి బాగలేనందున బుధవారం రోజున చొప్పదండి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఉపాధ్యక్షుడు ముద్దం మల్లేశం వారికి 5000 రూపాయల ఆర్థిక సహాయం చేసినారు. వీరి వెంట

మండల పరిషత్ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ, షఫీఖ్ రహమాన్ పాషా,పిట్టల వెంకటేష్,గుర్రం రమేష్ ,ఎలిగేటి సురేష్ ,శేఖర్,నూనె శేఖర్ పిట్టల శంకరయ్య, ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయం లో ఘనంగా పడునెట్టాండి మహా పడి పూజ

**పూజ కార్యక్రమం నిర్వహించిన కత్తి రమేష్ గౌడ్**

చొప్పదండి /కరీంనగర్,డిసెంబర్ 18 (అక్షరం న్యూస్ )

చొప్పదండి పట్టణములోని శ్రీ వెంకటేశ్వర మణికంఠ అయ్యప్ప దేవాలయం నందు అర్చకులు బ్రహ్మశ్రీ ఫాలోజ్ చరణాచార్యులు చేతుల మీదుగా కత్తి రమేష్ గౌడ్ మహ పడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయంలో కత్తి సాయి చరణ్ కన్నె స్వామి చేత దివ్య పదునేట్ట%శీ%బడి మహా పడిపూజ కార్యక్రమం అభిషేకాలు, పేటతుళ్ళి ఆటలు, భజన కార్యక్రమలతో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భజన కళాకారులు స్వాములు భక్తులు పాల్గొన్నారు.



# భారీగా పెరిగిన కూరగాయల రేట్లు..

## సామాన్యుడి జేబుకి చిల్లు...

సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 18 / అక్షరం న్యూస్

సంగారెడ్డి జిల్లాలో తో పాటు నారాయణఖేడ్ సదాశివపేట్ జహీరాబాద్ లో కూరగాయల ధరలు మంటలు పుట్టిస్తున్నాయి.

ఇటీవల కురిసిన భారీ వర్షాలు సంగారెడ్డి జహీరాబాద్ నారాయణఖేడ్ అతలాకుతలం చేసిన సంగతి తెలిసిందే. వేల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని ప్రభుత్వ నివేదికలు చెబుతున్నారు. ఇవన్నీ ఇప్పుడు సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతున్నాయి. కూరగాయలు, నిత్యావసరాల ధరలు చుక్కల్ని తాకుతున్నాయి..

నిత్యావసర వస్తులవుల మంట రోజు రోజుకి పెరిగుతోంది. కూరగాయల, నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగాయి. దేశంలో ద్రవ్యోల్బణం స్థాయి పెరగడంతో నిత్యావసర వస్తువులు భారీగా పెరిగాయి. అలాగే వర్షాభావం తక్కువగా ఉండటంతో వేసవిలో కూరగాయల పంట దిగుబడి తక్కువుగా ఉంది. దీనివల్ల డిమాండ్ తగ్గట్టు ఉత్పత్తి లేకపోవడంతో కూరగాయ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కూరగాయల ధరలు ఏకంగా సెంచరీ దాటేస్తున్నాయి.

నారాయణఖేడ్ జహీరాబాద్ సదాశివపేట్ లో కూరగాయల ధరలు గత రెండు మూడు రోజుల్లోనే 50 నుంచి 80 శాతం వరకు భారీగా పెరిగాయి. కేజీ టమాటా ధర రూ.25 -30 నుంచి ఉన్నఫలంగా రూ.60కి పెరిగింది. అలాగే కేజీ పచ్చిమిర్చి ధర రూ. 80 నుంచి రూ.120 కి పెరిగింది. బీన్స్ అయితే ఏకంగా రూ.150కి చేరింది. వంకాయ, బీరకాయ, బెండకాయ, దొండకాయ, చిక్కుళ్లు వంటి కూరగాయలు కేజీ రూ.40 నుంచి రూ.60, రూ.70కి అమాంతం పెరిగిపోయాయి.

### :భారీగా పెరిగిన మటన్ చికెన్ ధరలు

రాష్ట్రంలో చికెన్, మటన్ ధరలు భారీగా పెరిగాయి. అందులో భాగంగానే విజయనగరంలో చికెన్, మటన్ ధరలు ఆకాశాన్ని అంటాయి. విజయనగరంలో కేజీ చికెన్ రూ.200 నుంచి రూ.260, రూ.280కి చేరింది. మటన్ కేజీ రూ.800 నుంచి రూ.1,000కి పెరిగింది. రొయ్యలు, చేపలు, పీతలు వంటి చేపల ధరలు కూడా భారీగా



పెరిగాయి.

### పెరిగిన పప్పుల ధరలు

కూరగాయల తరువాత వంటల్లో ఎక్కువగా వాడే పప్పుల ధరలు అంతకంటే ఎక్కువే పెరిగాయి. అలాగే విజయనగరంలోనూ కూడా పప్పులు ధరలు భారీగా పెరిగాయి. కందిపప్పు కేజీ ధర రూ.110-120 నుంచి రూ.200కి పెరిగింది. క్వాలిటీ ఆధారంగా శనగపప్పు కేజీ ధర రూ.90-100 నుంచి రూ.120కి పెరిగింది. పెసరపప్పు రూ.140 కి పెరిగింది. మినపపప్పు 140 శాతం-150 శాతం పెరిగింది.

### :ఇతర ధరలో పెరుగుదల

వంట నూనె కూడా ధర పెరుగుదలకు మినహాయింపు లేకుండా ఉంది. వంట నూనె కిలో రూ.180-రూ.190 అమ్ముతున్నారు. అలాగే సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.120-రూ.125 వరకు అమ్ముతున్నారు. అలాగే అల్లం ధర కిలో రూ.200కి అమ్ముతున్నారు. వెల్లుల్లి ధర రూ.300 పెరిగింది. ఉల్లిపాయాల ధరలు కూడా పెరుగుతాయి. చింతపండు కూడా కేజీ రూ.120-రూ.130 అయింది. దీంతో జనాలు బెంబేలెత్తిపోతున్నారు.

స్టాక్ తగ్గడం, పక్క రాష్ట్రాల నుంచి దిగుమతుల వల్లే ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. దీనివల్ల సమాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల ఆదాయాలు పడిపోవడంతో, మరోవైపు ధరలు పెరిగి ఖర్చులు పెరగడంతో ఆర్థిక ఇబ్బందులను సామాన్య కుటుంబాలు ఎదుర్కొంటున్నాయి.

ఇతర ప్రాంతాల నుంచి కూరగాయలతో పాటు క్యారెట్, క్యాప్సికం వంటివి వస్తున్నాయి. ఎక్కువుగా కర్ణాటక నుంచి కూరగాయలు ఎక్కువుగా దిగుమతి అవుతున్నాయి. అందువల్ల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.

అకాల వర్షాల కారణంగా చేతికొచ్చిన పంట దెబ్బతినడంతో అవసరానికి అనుగుణంగా సాగులేక మార్కెట్లకు స్టాక్ రావడం తగ్గిందని అమ్మకందారులు చెబుతున్నారు. ఒక్కసారి అధిక రేట్లకు కూరగాయల ధరలు పెరగడంతో నగర వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

నిత్యావసరాల ధరలు మండిపోతుంటే ఇప్పుడు వాటికి నూనె ధరలు తోడైయ్యాయని వినియోగదారులు వాపోతున్నారు. అసలే క్రిస్మస్ సంక్రాంతి పండుగ సీజన్ కావడంతో సామాన్యుడి జేబుపై మరింత భారం పడుతోందని మార్కెట్ విశ్లేషకులు అంటున్నారు.

# మోడీ ప్రభుత్వంలో మైనార్టీల హక్కులకు భరోసా లేని పరిస్థితి



- పోరాటాలతోనే మైనారిటీలకు హక్కులు
- షేక్ రబ్బానీ ఎంఐఎం పార్టీ

సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / డిసెంబర్ 18 / అక్షరం న్యూస్

మైనారిటీ హక్కుల దినోత్సవన్ని పురస్కరించుకొని ఎంఐఎం పార్టీ ఝరాసంగం మండల అధ్యక్షులు షేక్ రబ్బానీ మాట్లాడుతు భారతదేశంలో పోరాటాలతోనే మైనార్టీ హక్కులను సాధించవచ్చు అని రాష్ట్ర అధ్యక్షుడు బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ చెప్పేవారని అన్నారు.

నాగరికత ఎంత అభివృద్ధి చెందినా, ఇంకా చాలా దేశాల్లో మానవ హక్కులకు, ముఖ్యంగా మైనారిటీల హక్కులకు పూర్తి భరోసా లేని పరిస్థితి ఉంది. భారత్ లాంటి దేశాల్లో సైతం మానవ హక్కుల హననం కొనసాగుతోంది. కేంద్రంలో నరేంద్ర మోదీ అధికార పగ్గాలు చేపట్టాక ఈ ధోరణి మరింతగా పెరిగిపోయింది. అతిపెద్ద ప్రజాస్వామిక దేశమని చెప్పుకొంటున్న భారత్‌లో కొనసాగుతున్న మానవ హక్కుల హననంపై ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు అక్షింతలు వేసినా పాలకుల్లో చలనం లేకపోవడం విడ్డూరం. ఏ దేశ స్వాతంత్ర్య, అభివృద్ధి ఫలాలైనా ప్రాథమికంగా అన్ని వర్గాలు, అన్ని సముదాయాల ప్రజలకు నిష్పక్షపాతంగా, న్యాయంగా అందినప్పుడే స్వాతంత్ర్యానికి, అభివృద్ధికి ఒక అర్థముంటుంది.

భిన్న కులాలు, మతాలు, సముదాయాలకు ఆలవాలమైన మన దేశంలో అన్ని సమాజాల వారికి, ముఖ్యంగా ముస్లిం మైనారిటీలకు హక్కులు, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయా అంటే, సమాధానం కోసం నీళ్ళు నమలాల్సిందే. దేశ జనాభాలో సుమారు 30 కోట్ల వరకూ ముస్లిం జనాభా ఉంది. వీరిలో 60 శాతం మంది నేటికీ దారిద్ర్యరేఖ దిగువన దుర్భరమైన జీవనం గడుపుతున్నారు. దీనికి ప్రధాన కారణం విద్యా లేమి. 2001లో ముస్లింలలో నిరక్షరాస్యత 42.5 శాతం ఉంటే అది ఇప్పుడు 42.7 శాతం ఉంది. అంటే రెండు దశాబ్దాల తరువాత కేవలం 0.2 శాతం మాత్రమే పెరుగుదల నమోదైంది.

వివిధ పథకాలు, కార్యక్రమాల కింద ముస్లింలలో అక్షరాస్యతను పెంచడానికి ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని చెప్పుకుంటున్నా ఇలాంటి దయనీయ స్థితికి కారణాలేమిటన్న ప్రశ్నకు సరియైన సమాధానం లేదు. దీన్ని బట్టి మైనారిటీల విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు ఎంత గొప్పగా కృషి చేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చు. పాఠశాలకు వెళ్ళి మధ్యలో బడి మానేస్తున్న పిల్లల జాబితాలో కూడా ముస్లింల పిల్లలే అధికంగా ఉంటున్నారు. వారు తమ పిల్లలను చదివించుకోలేక పోవడానికి ఆర్థిక వెనుకబాటు మరో కారణం. ఏదో ఒక రకంగా అష్టకష్టాలు పడి ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు దొరకడం అంత సులభం కాదు. ప్రభుత్వ రంగంలోనే కాదు, ప్రైవేట్ రంగంలో కూడా వారికి ఉద్యోగాలు లభించవు. కొన్ని విభాగాలు అనధికారికంగా ముస్లింలకు ఉద్యోగాలు ఇవ్వరాదన్న విధానాన్ని పాటిస్తున్నట్లు తెలుస్తోంది. ఐఏఎస్లో మూడు శాతం, ఐఎఫ్ఎస్లో 1.8 శాతం, ఐపిఎస్లో నాలుగు శాతం, రైల్వేలలో 4.5 శాతం, పోలీస్ శాఖలో ఆరు శాతం, ఆరోగ్య శాఖలో నాలుగు శాతం, రవాణా శాఖలో 6.5 శాతం, న్యాయ శాఖలో 7.8 శాతం మాత్రమే ముస్లింలకు ప్రాతినిధ్యం ఉంది.

ఇక రాజకీయ ప్రాతినిధ్యానికొస్తే 245 మంది రాజ్యసభ సభ్యులకు 24 మంది, 545 మంది లోక్సభ సభ్యులకు కేవలం 27 మంది మాత్రమే ముస్లిం మైనారిటీలున్నారు. దేశం మొత్తం మీద 4 వేల పైచిలుకు శాసనసభ్యులుంటే, కనీసం 4 వందల మంది కూడా ముస్లిం శాసనసభ్యులు లేరు. సుమారు పదిహేను రాష్ట్రాల శాసనసభల్లో కూడా ముస్లింల ప్రాతినిధ్యం లేదు.

ఇప్పటికైనా పాలకవర్గాలు కళ్ళు తెరిచి ముస్లింలకు న్యాయవంతమైన, రాజ్యాంగబద్ధమైన వారి హక్కును వారికి అందించడానికి ప్రయత్నించాలి. సచార్ నివేదికను అమలుపరిస్తే గొప్ప మేలు చేసినవారవుతారు. ముస్లింలు కూడా, ఎవరో ఏదో చేస్తారని ఎదురుచూడకూడకుండా, తమకు కావలసింది, తమకు దక్కాల్సింది సాధించుకునే దిశగా సామాజిక చైతన్యంతో, నిర్దిష్టమైన ప్రణాళికతో ముందుకు కదలాలి. ప్రజాప్రాతినిధ్య చట్టాల్లో తమ వాటా కోసం కార్యాచరణ రూపొందించుకోవాలి. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక, మౌలిక హక్కుల సాధనకు, జనాభా ప్రాతిప్రదికన సామాజిక, రాజకీయ, ఆర్థిక, ప్రైవేట్, పబ్లిక్ జీవన రంగాలన్నిటిలో అందరితో పాటు ముస్లింల ప్రాతినిధ్యానికి ప్రభుత్వాలు అవకాశాలు కల్పించాలి. మైనారిటీ అత్యాచార నిరోధక చట్టం తీసుకురావాలి. ముస్లింల వ్యక్తిగత చట్టాల పరిరక్షణకు హామీ ఉండాలి. వక్ఫ్ ఆస్తులను రక్షించాలి. ఉద్యోగ ఉపాధి రంగాలతోపాటు, జనాభా ప్రాతిపదికన రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలి. హక్కులు సాధించుకోడానికి దేశంలోని విశాల హృదయులు, లౌకికవాదులు, ప్రజాస్వామ్య ప్రేమికులు, హక్కుల నేతలు, బహుజనులతో కలిసి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలి. అసదుద్దీన్ ఓవైసీ పోరాటంలో మనమందరం పాలిబాగస్థులుగా కేవలం మైనార్టీల హక్కులు కాకుండా సమాజంలో ఎవరైతే హక్కుల ఉల్లాంగానకు గురైన బాధితులందరు ఏకంగా పోరాడితేనే హక్కులు మన హక్కులకు రక్షణ ఉంటుందని షేక్ రబ్బాని పిలుపునిచ్చారు.

## గంజాయి సాగు చేస్తున్న వ్యక్తి అరెస్ట్...

**మంథని సిఐ రాజ గౌడ్.**



పెద్దపెల్లి జిల్లా /ముత్తారం డిసెంబర్ 18 /(అక్షరం న్యూస్):

గంజాయి సాగు చేస్తున్న వ్యక్తిని బుధవారం అరెస్టు చేసినట్లు మంథని సీఐ రాజు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్తారం గ్రామానికి చెందిన రేపాల గట్టయ్య అనే వ్యక్తి తన ఇంటి ఆవరణలో గంజాయి మొక్కలను సాగు చేస్తున్నాడని సమాచారం మేరకు పోలీసులు, అగ్రికల్చర్ ఆఫీసర్ తో వెళ్లి చూడగా 12 గంజాయి మొక్కలు సాగులో ఉన్నట్లు తెలిపారు. గంజాయి మొక్కల విలువ సుమారుగా 1,20,000/-రూ. ఉంటుందని అన్నారు. సాగు చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. మంథని,రామగిరి, ముత్తారం మండలాలలో ఎవరైనా గంజాయి అమ్మిన కొన్న పండించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయన వెంట ముత్తారం ఎస్సై నరేష్ , కానిస్టేబుల్ విజయ్, నర్సయ్య ,అశోక్ ఉన్నారు.

## ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలి



సంగారెడ్డి / జహీరాబాద్ / డిసెంబర్ 18 / అక్షరం న్యూస్

ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని ఆటో డ్రైవర్ల వేషధారణలో అసెంబ్లీకి వెళ్లిన జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ఆటో డ్రైవర్ల సమస్యలపై బీఆర్ఎస్ అసెంబ్లీలో వాయిదా తీర్మానం... కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆటో డ్రైవర్లు. ఉపాధి కోల్పోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, వారి కుటుంబాలను ఆదుకోవాలని వాయిదా తీర్మానం. .. కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పినట్టుగా ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, ఏడాదికి 12,000 రూపాయల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేసిన బీఆర్ఎస్ నాయకులు.

## పంటల సాగు విధానం పై రైతులకు అవగాహన

**-అవగాహనా కల్పించిన వ్యవసాయ శాఖ అధికారులు**



చొప్పదండి/ కరీంనగర్, డిసెంబర్ 18 (అక్షరం న్యూస్ )

రైతు నేస్తం కార్యక్రమం లో ఆరుతడి పంటలు సాగు విధానం ,లాభాలు ఎరువుల యాజమాన్యం ,తెగులు, పురుగుల నివారణ పైన రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి భాగ్యాలక్ష్మి, ఏడీఏ ప్రియదర్శిని , చొప్పదండి మండల వ్యవసాయ అధికారివంశీ కృష్ణ, ఏఈవో లు, రైతులు ,పాల్గొన్నారు

## నూతన చర్చి ప్రారంభత్సవంలో పాల్గొన్న టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్



సంగారెడ్డి / జహీరాబాద్ / మొగుడంపల్లి / డిసెంబర్ 18 /అక్షరం న్యూస్

జహీరాబాద్ నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలో గల ఖాన్‌జమాల్‌పూర్ గ్రామంలో న్యూ అపొస్తలిక్ చర్చి ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీజీఐడీసీ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన్వీర్ అట్టి సంఘ పెద్దలు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా తన్వీర్ మాట్లాడుతూ.. కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఒకరిని ఒకరు గౌరవిస్తూ సమాజంలో సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాల్రాజ్ వివిధ సంఘాల పాస్టర్లు సంఘ కాపరులు కాంగ్రెస్ నాయకులు మొహమ్మద్ కుతుబుద్దీన్ మాజీ కౌన్సిలర్లు రాములు నేత ముత్తిరామ్ నవీద్ తదితరులు ఉన్నారు.

## సంగారెడ్డి లో భక్తి శ్రద్ధలతో సంకష్ట చతుర్థి పూజలు



సంగారెడ్డి / జహీరాబాద్ / న్యాల్కల్ / డిసెంబర్ 18 /అక్షరం న్యూస్

సంకష్ట చతుర్థి సందర్భంగా సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం రేజింతల్ లో కొలువైన శ్రీ సిద్ధి వినాయక ఆలయంలో బుధవారం విశేష అర్చనలను భక్తులు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి మూలమూర్తికి అభిషేకాలు, అలంకరణ గావించి నైవేద్య నివేదన చేసి, కర్పూర హారతులతో మంగళ నీరాజనాలను సమర్పించారు. తొలి మొక్కుల దేవుడిని దర్శించుకునేందుకు వేలాది మంది భక్తులు తరలి వచ్చారు.

## జాక్‌తో ముందుకు వస్తున్న జొన్నలగడ్డ





టాలీవుడ్ యాక్టర్ సిద్ధు జొన్నలగడ్డ బ్యాక్ టు బ్యాక్ సినిమాల్లో నటిస్తున్నాడని తెలిసిందే. ఈ క్రేజీ యాక్టర్ నటిస్తోన్న ప్రాజెక్టుల్లో ఒకటి జాక్. బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ 37గా వస్తోంది. మేకర్స్ తాజాగా విడుదల తేదీపై క్లారిటీ ఇచ్చారు. ప్రభాస్ నటిస్తోన్న రాజాసాబ్‌ను 2025 ఏప్రిల్ 10న విడుదల చేస్తున్నట్టు ప్రకటించగా.. రిలీజ్ వాయిదా పడుతుందంటూ వార్తలు తెరపైకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలో జాక్ సినిమాను ఇదే తేదీన విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు. తాజా లుక్‌లో నిర్మానుష్య ప్రదేశంలో ఓ వైపు జీపు కనిపిస్తుండగా.. మరోవైపు గన్‌ను చూడొచ్చు. రాజాసాబ్ తేదీన వస్తుండటంతో సూపర్ బజ్ క్రియేట్ అవడం పక్కా అని అర్థమవుతోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. సిద్ధు జొన్నల గడ్డ దీంతోపాటు నీరజ కోన డైరెక్షన్‌లో తెలుసు కదా సినిమా చేస్తుండగా.. మరోవైపు టిల్లు 3 కూడా లైన్‌లో ఉంది.

## నాగచైతన్య, సాయిపల్లవి శివతండవం



టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తోన్న చిత్రం తండేల్. చందూ మొండేటి డైరెక్షన్‌లో రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ మూవీలో సాయిపల్లవి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని 2025 ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఇప్పటికే విడుదల చేసిన బుజ్జి తల్లి సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. తాజాగా తండేల్ సెకండ్ సింగిల్ అప్‌డేట్ అందించారు మేకర్స్. శివశక్తి ఫుల్ సాంగ్‌ను డిసెంబర్ 22న తెలుగు, హిందీ, తమిళ భాషల్లో విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. చైతూ, సాయిపల్లవి శివతాండవం చూపించబోతున్నట్టు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోంది తండేల్. ఈ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తుండగా.. అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి.

## ఆ టైం కెరీయర్ అయిపోయిందనుకున్నా : మహీరాఖాన్



షారుక్‌ఖాన్‌తో నటించిన రయీస్‌తో ఇండియాలో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుంది పాకిస్థానీ నటి మహీరాఖాన్. సోషల్‌మీడియాలో ఈ భామకున్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే ఈ బ్యూటీ బాలీవుడ్ స్టార్ యాక్టర్ రణ్‌బీర్‌కపూర్‌తో కలిసి సిగరెట్ పట్టుకుని దిగిన ఫొటోలు అప్పట్లో తీవ్ర దుమారం రేపాయని తెలిసిందే. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పర్సనల్‌గా, ప్రొఫెషనల్‌గా ఎలాంటి సవాళ్లు ఎదుర్కొన్నారనే విషయంపై మాట్లాడింది. ది లిటిల్ వైట్ డ్రెస్ అంటూ ఓ జాతీయ మీడియాలో తనపై రాసిన కథనం గురించి చెబుతూ.. అప్పుడేం జరుగుతుందో అంతగా గుర్తించలేకపోయానంది. పాక్‌లో మంచి నటిగా పాపులర్ అయిన ఈ నటికి ఏమైందంటూ వచ్చిన వార్తలను చూసి తనకేమైనా పిచ్చి లేసిందా..? అని అనుకున్నానని చెప్పింది. దీంతో ఇక తన కెరీర్ క్లోజ్ అయిపోయిందనిపించిందన్న మహీరాఖాన్.. తన లైఫ్‌లో అవే కష్టతరమైన రోజులని చెప్పింది. ఓ వైపు విడాకుల బాధలో ఉంటే.. మరోవైపు పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్‌పై ఎఫెక్ట్ పడిందని.. ఈ విషయంలో తాను చాలా సార్లు ఏడ్చిన సందర్భాలున్నాయని చెప్పుకొచ్చింది.

# క్రీడోదయం

# గబ్బా టెస్ట్‌లో గట్టెక్కిన టీమిండియా!

- డ్రాగా ముగిసిన గబ్బా టెస్ట్
- టెయిలెండర్ల అసాధారణ ప్రదర్శన
- టీమిండియాను కాపాడిన వర్షం
- 260 పరుగులకు ఆలౌటైన భారత్
- భారీ లీడ్‌తో రెండో ఇన్నింగ్స్ బరిలోకి ఆసీస్
- 89/7 స్కోర్ వద్ద ఆసీస్ డిక్లేర్



ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ గమనాన్ని తేల్చే గబ్బా టెస్ట్‌లో టీమిండియా ఓటమి నుంచి గట్టెక్కింది. టెయిలెండర్ల అసాధారణ ప్రదర్శనకు వర్షం తోడవ్వడంతో ఈ మ్యాచ్ ఫలితం లేకుండా ముగిసింది. 275 పరుగుల లక్ష్యంతో భారత్ రెండో ఇన్నింగ్స్ ప్రారంభించగా.. వర్షం అంతరాయం కలిగించింది. వర్షం తీవ్రత పెరగడంతో అంపైర్లు మ్యాచ్‌ను డ్రాగా ప్రకటించారు. దాంతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. మొత్తం మ్యాచ్‌లో ఆస్ట్రేలియా జట్టు ఆధిపత్యం ప్రదర్శించినా నాలుగో, చివరి రోజు మాత్రం టీమిండియా అద్భుత ఆటతీరును ప్రదర్శించిందనడంలో సందేహం లేదు. ఆస్ట్రేలియా టీమిండియాకు కేవలం 275 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. గత పర్యటనలో ఆస్ట్రేలియాపై ఇదే మైదానంలో 328 పరుగుల స్కోరును ఛేదించిన టీమిండియా రికార్డు సృష్టించింది. ఇలాంటి పరిస్థితుల్లో ఈసారి కూడా ఈ స్కోరును ఛేదించడం సాధ్యమనిపించింది. అయితే, వర్షం ఆస్ట్రేలియాను కాపాడినట్లు అంతా భావిస్తున్నారు. ఎందుకంటే గబ్బా మైదానంలో టీమిండియాకు అనుకూలమైన చరిత్ర ఉంది. అంతకుముందు 252/9 ఓవర్‌నైట్ స్కోర్‌తో ఐదో రోజు ఆటను ప్రారంభించిన భారత్.. మరో 8 పరుగులను జోడించి 260 పరుగులకు ఆలౌటైంది. ట్రావిస్ హెడ్ బౌలింగ్‌లో ఆకాశ్ దీప్(44 బంతుల్లో 2 ఫోర్లు, సిక్స్‌తో 31)ఆఖరి వికెట్‌గా పెవిలియన్ చేరాడు. జస్‌ప్రీత్ బుమ్రా(10 నాటౌట్) అజేయంగా నిలిచాడు. దాంతో ఆసీస్‌కు 185 పరుగుల ఆధిక్యం లభించింది. భారీ లీడ్‌తో రెండో ఇన్నింగ్స్ బరిలోకి దిగిన ఆసీస్.. 89/7 స్కోర్ వద్ద డిక్లేర్ చేసింది. జస్‌ప్రీత్ బుమ్రా(3/18), ఆకాశ్ దీప్(2/28), మహమ్మద్ సిరాజ్(2/38) నిప్పులు చెరగడంతో ఆసీస్ 85 పరుగులకే ఏడు వికెట్లు కోల్పోయింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో నాథన్ మెక్‌స్వీనీ(4), ఉస్మాన్ ఖవాజా(8), మార్నస్ లబుషేన్(1), మిచెల్ మార్ష్(2), స్టీవ్ స్మిత్(4) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. ట్రావిస్ హెడ్(17), అలెక్స్ క్యారీ(19 నాటౌట్), ప్యాట్ కమిన్స్ (22)లు డబుల్ డిజిట్ స్కోర్ చేశారు. ఈ మ్యాచ్‌లో ఎలాగైన ఫలితం రాబట్టాలనే ఉద్దేశంతో ఆసీస్.. భారత్ ముందు 275 పరుగుల ఊరించే లక్ష్యాన్ని ఉంచింది. కానీ ఆసీస్ ఆశలపై వరణుడు నీళ్లు చల్లాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 445 పరుగుల భారీ స్కోర్ చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో శతకంతో చెలరేగిన ట్రావిస్ హెడ్(160 బంతుల్లో 18 ఫోర్లతో 152)కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డ్ దక్కింది. ఈ మ్యాచ్‌లో ఆసీస్ పూర్తి ఆధిపత్యం చెలాయించింది. విజయం దిశగా సాగిన ఆ జట్టు ఆశలపై వరణుడు నీళ్లు చల్లాడు. ఆకాశ్ దీప్, జస్‌ప్రీత్ బుమ్రా అసాధారణ బ్యాటింగ్‌తో ఈ మ్యాచ్‌లో టీమిండియా ఫాలో ఆన్ తప్పించుకుంది. ఈ ఇద్దరూ ఆఖరి వికెట్‌కు 47 పరుగులు జోడించారు. టీమిండియా ఫాలో ఆన్ గండం గట్టెక్కకుంటే ఈ మ్యాచ్‌లో ఆసీస్ విజయం సాధించేది.

# కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా అసాధారణ బ్యాటింగ్

**ఆకాశ్ దీప్, జస్‌ప్రీత్ బుమ్రా అద్భుతమైన పోరాటం**

**అందుకే ఓటమి తప్పించుకున్నాం: రోహిత్ శర్మ**



కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా అసాధారణ బ్యాటింగ్‌తో పాటు ఆకాశ్ దీప్, జస్‌ప్రీత్ బుమ్రా అద్భుతమైన పోరాటంతో ఓటమి తప్పించుకున్నామని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. మూడో టెస్ట్ అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన రోహిత్ శర్మ.. ఓటమి తప్పించిన ఆటగాళ్లపై ప్రశంసల జల్లు కురిపించాడు. పదే పదే వర్షం అంతరాయం కలిగించడం చికాకు పెట్టిందన్నాడు. 'పదే పదే వర్షం అంతరాయం కలిగించడం చికాకు పెట్టింది. కానీ ఈ మ్యాచ్‌లో ఓటమి తప్పించుకొని 1-1తో మెల్‌బోర్న్ వెళ్లడం గొప్ప విషయం. ఈ మ్యాచ్ డ్రాగా ముగియడంతో మా ఆత్మవిశ్వాసం రెట్టింపు అయ్యింది. మెల్‌బోర్న్‌లో రాణించగలమనే విశ్వాసాన్ని ఇచ్చింది. నాలుగో రోజు ఆటలో లంచ్ తర్వాత మాలో ఎవరైనా నిలబడి గేమ్‌ను ముందుకు తీసుకెళ్లాలనుకున్నాం. వాతావరణాన్ని మదిలో పెట్టుకొని ఆడాలనుకున్నాం. వర్షం కారణంగా గేమ్ పూర్తిగా జరగదని మాకు తెలుసు. ఈ మ్యాచ్ డ్రా.. క్రెడిట్ జడేజా, రాహుల్‌దే. ఈ ఇద్దరి బ్యాటింగ్ అద్భుతం. వీరి ఆట చూడ మచ్చటగా అనిపించింది. బౌలింగ్‌లోనూ మేం అద్భుతంగా రాణించాం. ముఖ్యంగా బుమ్రా దుమ్ములేపాడు. ఆకాశ్ దీప్‌ది విభిన్నమైన పాత్ర. అతనిలో చాలా ప్రతిభ ఉంది. అంతర్జాతీయ క్రికెట్‌కు అతను కొత్త. కానీ ఇలాంటి మ్యాచ్‌లు అతనికి ఎంతో అనుభవాన్నిస్తాయి. అతనికి అండగా నిలిచి వెన్నుతట్టే ఆటగాళ్లు జట్టులో ఉన్నారు.'అని రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు.

# అశ్విన్ సంచలన నిర్ణయం

**అంతర్జాతీయ క్రికెట్‌కు అశ్విన్ గుడ్‌బై!**


**అన్ని ఫార్మాట్లకు వీడ్కోలు**

టీమిండియా స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో గబ్బా వేదికగా జరిగిన మూడో టెస్ట్ అనంతరం అశ్విన్ తన నిర్ణయాన్ని వెల్లడించాడు. మ్యాచ్ అనంతరం కెప్టెన్ రోహిత్ శర్మతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న అశ్విన్.. తన 14 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌కు వీడ్కోలు పలుకుతున్నట్లు తెలిపాడు. ఈ సమయంలో అశ్విన్ కాస్త భావోద్వేగానికి గురయ్యాడు. "అంతర్జాతీయ స్థాయిలో అన్ని ఫార్మాట్లలో భారత క్రికెటర్‌గా ఇదే నా చివరి రోజు. ఒక క్రికెటర్‌గా నాలో ఇంకా కొంచెం శక్తి ఉంది. అయితే అది క్లబ్ స్థాయి క్రికెట్‌లో ఉపయోగించుంటా. నేను చాలా సరదాగా గడిపాను. రోహిత్ శర్మతోపాట సహచరుల అందరితో మంచి జ్ఞాపకాలు ఉన్నాయి. కొద్దిరోజులుగా కొందరు సహచరులను మిస్ అయ్యాను. నేను కృతజ్ఞతలు చెప్పుకోవాల్సిన వ్యక్తులు చాలా మంది ఉన్నారు. ఈ క్రికెట్ ప్రయాణంలో భాగమైన కోచ్‌లందరూ, ముఖ్యంగా రోహిత్, విరాట్, అజింక్యా, పుజారా అద్భుతమైన క్యాచ్‌లను అందుకుని.. నాకు వికెట్ల సంఖ్యను అందించారు. అలాగే గట్టి పోటీదారుగా ఉన్న ఆస్ట్రేలియా క్రికెట్ జట్టుకు ధన్యవాదాలు. నేను ఆసీస్‌తో మ్యాచ్‌లను ఎంతో ఎంజాయ్ చేశాను." అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. పెర్త్ టెస్ట్ విజయం తర్వాతే అశ్విన్ రిటైర్మెంట్ ప్రకటించాలనుకున్నాడని, కానీ తానే పింక్ బాల్ టెస్ట్ ఆడేలా కన్విన్స్ చేసానని కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. అశ్విన్ నిర్ణయాన్ని గౌరవిస్తున్నామని, తదుపరి రెండు టెస్ట్‌లు అతను ఆడడని వెల్లడించాడు. గురువారమే అశ్విన్ స్వదేశానికి వెళ్లిపోతాడని స్పష్టం చేశాడు. 2010 శ్రీలంక పర్యటనలో హరారే వేదికగా జరిగిన వన్డే మ్యాచ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన అశ్విన్.. అడిలైడ్ వేదికగా జరిగిన పింక్ బాల్ టెస్ట్‌తో చివరి మ్యాచ్ ఆడాడు. మూడు ఫార్మాట్లలో కలిపి అశ్విన్ 765 వికెట్లు తీసాడు. టెస్ట్‌ల్లో 106 మ్యాచ్‌ల్లో 2.83 ఎకానమీతో 537 వికెట్లు పడగొట్టాడు. ఇందులో 5 వికెట్ల ఘనతను 37 సార్లు అందుకున్నాడు.



# చిత్రోదయం

## ఓజీలో డీజే టిల్లు భామ నేహాశెట్టి




టాలీవుడ్ స్టార్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న మోస్ట్ క్రేజీయెస్ట్ సినిమా ఓజీ. సుజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం థాయ్‌లాండ్‌లో షూటింగ్ కొనసాగుతోంది. ఇప్పటికే షూటింగ్‌కు సంబంధించిన స్టిల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. కాగా ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. ఈ చిత్రంలో స్పెషల్ సాంగ్ ఉండబోతుందట.. ఈ పాటలో డీజే టిల్లు భామ నేహాశెట్టి మెస్మరైజ్ చేయబోతుందట. పవన్ కల్యాణ్‌తో నేహాశెట్టి స్టెప్పులేయబోతుందన్న వార్తలపై ప్రస్తుతానికి అధికారిక ప్రకటన ఏం రాకున్నా.. ఈ అప్‌డేట్‌ను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు మూవీ లవర్స్ అండ్ ఫ్యాన్స్. ఈ చిత్రంలో గ్యాంగ్ లీడర్ ఫేం ప్రియాంకా ఆరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. శ్రియారెడ్డి కీలక పాత్రలో నటిస్తున్న ఈ చిత్రానికి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య తెరకెక్కిస్తున్నారు. మేకర్స్ ఇప్పటికే లాంచ్ చేసిన ఓజీ గ్లింప్స్.. పవన్ కల్యాణ్ పూర్తిగా నయా అవతార్‌లో చూపిస్తూ సినిమాపై అంచనాలు పెంచేస్తున్నాడు. ఈ చిత్రంలో పాపులర్ జపనీస్ నటుడు కజుకి కిటముర, ప్రముఖ థాయ్ యాక్టర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

## ఈ ఇద్దరు త్వరలోనే బాక్సాఫీస్ వద్ద పోరుకు రెడీ



యాక్టర్, డైరెక్టర్, ప్రొడ్యూసర్‌గా దశాబ్దాలుగా ప్రేక్షకులను ఎంటర్‌టైన్ చేస్తున్న స్టార్ సెలబ్రిటీ ఉపేంద్ర. ఇక సహజత్వానికి దగ్గరగా ఉండే సినిమాలతో తనదైన ముద్ర వేసుకున్నాడు టాలెంటెడ్ డైరెక్టర్ వెట్రిమారన్. ఈ ఇద్దరు త్వరలోనే బాక్సాఫీస్ వద్ద పోరుకు రెడీ అవుతున్నారు. వెట్రిమారన్ డైరెక్షన్‌లో విజయ్ సేతుపతి లీడ్ రోల్‌లో నటిస్తోన్న ప్రాజెక్ట్ విడుదల పార్ట్ 2. డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. కన్నడ స్టార్ హీరో ఉపేంద్ర కథనందిస్తూ.. దర్శకత్వం వహిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'యూఐ'. రీష్మా నానయ్య ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న ఈ మూవీ కూడా డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా కన్నడ, తెలుగు, తమిళం, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. రిలీజ్ టైం దగ్గర పడుతున్న నేపథ్యంలో ఉపేంద్ర, వెట్రిమారన్ టీం ప్రమోషన్స్‌లో బిజీబిజీగా ఉన్నారు. ఇందులో భాగంగా ఇద్దరు ఒక్క చోట చేరి షేక్ హ్యాండ్ ఇచ్చుకున్నారు. రెండు సినిమాలు సక్సెస్ అవ్వాలని కోరుకుంటూ ఒకరికొకరు ఆల్ ది బెస్ట్ చెప్పుకున్నారు. ఇప్పుడీ ఇద్దరు ఒకే ఫ్రేమ్‌లో ఉన్న స్టిల్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. ఒకటి కన్నడ నుంచి తెలుగులో.. మరొకటి తమిళం నుంచి తెలుగులో విడుదల అవుతున్న నేపథ్యంలో.. టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఈ క్రేజీ సినిమాల మధ్య ఫైట్ ఎలా ఉండబోతుందనే దానిపై క్యూరియాసిటీ పెంచేస్తుంది.

## నా ఫేవరేట్ మూవీ గీతాగోవిందం : దొమ్మరాజు గుకేశ్




ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ విశ్వ విజేతగా భారత గ్రాండ్ మాస్టర్, యువ కెరటం దొమ్మరాజు గుకేశ్ నిలిచిన విషయం తెలిసిందే. ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్, డింగ్ లిరెన్ (చైనా)ను ఓడించి ఛాంపియన్‌గా నిలవాలన్న కల నెరవేర్చుకున్నాడు. ఈ విజయంతో గుకేశ్ ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ గెలిచిన అతి పిన్న వయస్కుడిగా చరిత్ర సృష్టించాడు. అయితే చెస్ ఛాంపియన్‌షిప్ విశ్వ విజేతగా నిలిచిన గుకేశ్‌ను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ మంగళవారం సత్కరించడంతో పాటు రూ.5 కోట్ల చెక్కును బహూకరించారు. దీంతో పాటు చెస్‌ను ప్రోత్సహించడానికి అకాడమీని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఇదిలావుంటే.. రీసెంట్‌గా గుకేష్‌ను ఆంగ్ల మీడియా ఇంటర్వ్యూ చేయగా.. తనకు నచ్చిన సినిమా విజయ్ దేవరకొండ నటించిన 'గీత గోవిందం' అని తెలిపాడు. గుకేష్ మాట్లాడుతూ.. నాకు తమిళంలో సూర్య నటించిన సూర్య సన్ ఆఫ్ కృష్ణన్ సినిమాతో పాటు తెలుగులో గీత గోవిందం ఇష్టం అని తెలిపాడు. ఇక హిందీలో హృతిక్ రోషన్ హీరోగా వచ్చిన జిందగీ నా మిలేగీ దోబారా అనే సినిమా ఇష్టం అని తెలిపాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్నా ప్రధాన పాత్రల్లో వచ్చిన చిత్రం గీత గోవిందం. పరశురాం దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్ అందుకోవడమే కాకుండా.. రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది.

# వరుస సినిమాలతో అజిత్‌కుమార్ బిజీ



కోలీవుడ్ స్టార్ హీరో అజిత్ కుమార్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి మగిజ్ తిరుమేని దర్శకత్వం వహిస్తున్న విదాముయార్చి. ఏకే 62గా వస్తోన్న ఈ మూవీలో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. 2025 జనవరిలో పొంగళ్ కానుకంగా ప్రేక్షకుల ముందుకు రానుండగా.. మేకర్స్ నుంచి విడుదల తేదీపై క్లారిటీ రావాల్సి ఉంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వార్త స్టిల్స్ రూపంలో బయటకు వచ్చింది. విదాముయార్చి షూటింగ్ చివరి దశలో ఉంది. అజిత్ కుమార్ స్టైలిష్ సూట్‌లో ఉండగా.. త్రిష చీరకట్టులో స్టైలిష్ గాగుల్స్ పెట్టుకొని మెస్మరైజ్ చేస్తోంది. ఈ క్రేజీ స్టార్లు అందమైన లొకేషన్‌లో చిరునవ్వులు చిందిస్తూ నడుచుకుంటూ వస్తున్న స్టిల్‌తోపాటు లొకేషన్‌లో దిగిన ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇంతకీ ఈ షూట్ లొకేషన్ ఎక్కడనేది తెలియాల్సి ఉంది. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీలో యాక్షన్ కింగ్ అర్జున్ సార్జా కీలక పాత్ర పోషిస్తుండగా.. బాలీవుడ్ స్టార్ హీరో సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. విదాముయార్చి పోస్టర్లు ఇప్పటికే నెట్టింట చక్కర్లు కొడుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ చిత్రంలో ఆరవ్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. అజిత్ కుమార్ మరోవైపు అధిక్ రవిచంద్రన్ డైరెక్షన్‌లో ఏకే 63ను కూడా చేస్తుండగా.. గుడ్ బ్యాడ్ అగ్లీ టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది.

# రాజాసాబ్ షూటింగ్ పూర్తి



గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంపౌండ్ నుంచి హార్రర్ కామెడీ జోనర్‌లో వస్తోన్న చిత్రం రాజాసాబ్. మారుతి డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్టు ప్రకటించారని తెలిసిందే. సినిమా షూటింగ్‌కు సంబంధించి అభిమానుల్లో నెలకొన్న డైలామాకు చెక్ పెట్టాడు మారుతి. ఈ డైరెక్టర్ బచ్చలమల్లి ప్రమోషనల్ ఈవెంట్‌లో రాజాసాబ్ షూటింగ్ పూర్తయిందని క్లారిటీ ఇచ్చేశాడు. అయితే రాజాసాబ్ అనుకున్న సమయానికి రావడం లేదన్న వార్త ఒకటి మూవీ లవర్స్‌ను నిరాశ చెందేలా చేస్తుంది. రాజాసాబ్ విడుదల వాయిదా పడిందని వార్తలు వస్తుండగా.. మరోవైపు మీరు ఏ డేట్‌కు చూడాలనుకుంటే బాగుంటదో అదే తేదీన రాజాసాబ్ వస్తుందని మారుతి చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరి రాజాసాబ్ విడుదలపై మేకర్స్ నుంచి అధికారికంగా ఏదైనా ప్రకటన వస్తుందేమో చూడాలి. అంతేకాదు రాజాసాబ్ టీజర్ రన్‌టైం 2 నిమిషాల 15 సెకన్లు అని ఇన్‌సైడ్ టాక్. రాజాసాబ్ మోషన్ పోస్టర్ నెట్టింట టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. ఈ చిత్రంలో మలబారు సోయగం మాళవిక మోహనన్, ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. బాలీవుడ్ యాక్టర్ సంజయ్ దత్ కీ రోల్ పోషిస్తున్నాడు. ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.

## చరిత్ర సృష్టించిన జస్‌ప్రీత్ బుమ్రా..

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియా పర్యటనలో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు. ఈ క్రమంలో దిగ్గజ కెప్టెన్ కపిల్ దేవ్ ఆల్‌టైమ్ రికార్డ్‌ను బుమ్రా అధిగమించాడు. ఐదు టెస్టల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో గబ్బా వేదికగా జరుగుతున్న మూడో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో జస్‌ప్రీత్ బుమ్రా ఈ ఫీట్ సాధించాడు. ఆస్ట్రేలియా ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా(8), మార్నస్ లబుషేన్(1)లను ఔట్ చేయడం ద్వారా బుమ్రా ఈ ఘనతను అందుకున్నాడు. ఖవాజాను స్టన్నింగ్ డెలివరీతో క్లీన్ బౌల్డ్ చేసిన బుమ్రా.. మార్నస్ లబుషేన్‌ను కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. ఆసీస్ గడ్డపై కపిల్ దేవ్ 11 టెస్ట్‌ల్లో 51 వికెట్లు తీయగా.. జస్‌ప్రీత్ బుమ్రా 10 టెస్ట్‌ల్లో 52 వికెట్లు తీసి ఈ ఫీట్ సాధించాడు. ఈ జాబితాలో బుమ్రా, కపిల్ దేవ్ తర్వాత అనిల్ కుంబ్లే(49), రవిచంద్రన్ అశ్విన్(40), బిషన్ సింగ్ బేడీ(35) ఉన్నారు. ఇరు జట్ల మధ్య జరిగిన టెస్ట్‌ల్లో అత్యధిక వికెట్లు తీసిన ఘనత మాత్రం ఆసీస్ స్పిన్నర్ నాథన్ లయన్ పేరిట ఉంది. నాథన్ లయన్ 18 టెస్ట్‌ల్లో 63 వికెట్లు తీసాడు. అతనికి చేరువగా అశ్విన్ ఉన్నాడు. ఇక గబ్బా టెస్ట్ అనేక మలుపులు తిరుగుతోంది. ఓవైపు వర్షం.. మరోవైపు భారత బౌలర్ల అసాధారణ ప్రదర్శన అభిమానుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది. టెయిలెండర్ల అసాధారణ బ్యాటింగ్‌తో ఫాలో ఆన్ గండం గట్టెక్కిన భారత్.. బౌలింగ్‌లో నిప్పులు చెరుగుతోంది. జస్‌ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్, సిరాజ్



కట్టుదిట్టంగా బంతులు వేయడంతో ఆసీస్ రెండో ఇన్నింగ్స్‌లో 33 పరుగులకే 5 వికెట్లు కోల్పోయింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో నాథన్ మెక్‌స్వీనీ(4), ఉస్మాన్ ఖవాజా(8), మార్నస్ లబుషేన్(1), మిచెల్ మార్ష్(2), స్టీవ్ స్మిత్(4) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. క్రీజులో ట్రావిస్ హెడ్(13 బ్యాటింగ్)తో పాటు అలెక్స్ క్యారీ(6 బ్యాటింగ్) ఉన్నారు. భారత బౌలర్లలో బుమ్రా, ఆకాశ్ దీప్ రెండేసి వికెట్లు తీయగా.. సిరాజ్ ఓ వికెట్ పడగొట్టాడు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609